సూర్య
18వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
మంగళవారం 18 ఫిబ్రవరి 2025 : పేజీలు 8

# ఆర్టీసి బస్సులతోనే సురక్షిత ప్రయాణం : ఎమ్మెల్యే

**- 8 నూతన ఆర్టీసీ బస్సులు ప్రారంభం**




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లి 1, 2 డిపోల నందు కొత్త బస్సులను మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రారంభించారు. సోమవారం ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యేకి 1వ డిపో మేనేజర్ వెంకటరమణా రెడ్డి,2వ డిపో మేనేజర్ అమరనాథ్ లు పుష్ప గుచ్ఛాలు అందించి ఘనస్వాగతం పలికారు.అనంతరం సాంప్రదా యబద్ధంగా పూజలు నిర్వహించి, కొత్త బస్సులకు ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేశారు.అదే విధంగా మదనపల్లి 1,2 డిపోలకు సంబంధించి మొత్తం ఎనిమిది కొత్త బస్సులను జెండా ఊపి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ మిగతా 2లో

# వైభవంగా రంగనాథుని రథోత్సవం

**-రంగనాథ నామస్మరణతో జన సందోహం**

**-గోవింద నామస్మరణతో పురవీధుల గుండా రంగనాథుడు**





**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల పట్టణ పరిధిలోని పూలంగల్ల సర్కిల్ వద్ద ఉన్న శ్రీ రంగనాథుని బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథోత్సవం అంగరంగ వైభవంగా రంగనాథ స్వామి నామస్మరణకు భక్త జన సమూహంతో రంగనాథుడు పురవీధుల గుండా ఘనంగా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయ నిర్వాహకుల ప్రత్యేక ఆహ్వానం మేరకుశ్రీ రంగనాథ స్వామి బ్రహ్మరథోత్సవం నందు ముఖ్య అతిథులుగా మునిసిపల్ ఇంచార్జి వైయస్ మనోహర్ రెడ్డి , మునిసిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ చిన్నప్ప ,నూర్ భాషా రాష్ట్ర అధ్యక్షులు రసూల్ కౌన్సిలర్ లు కోడి రమణ, పార్నపల్లి కిషోర్ మరియు ఇతర వైసీపీ నాయకులకు దేవాలయ చైర్మన్ సుధీకర్ రెడ్డి మిగతా 2లో

# ఒంటిమిట్ట రెవెన్యూ లీలలు పార్ట్-2

## తహసీల్దార్ కార్యాలయంలో "డిజిటల్ పేమెంట్స్"




G Pay Paytm

- ➡ పనులు చక్కబెట్టాలన్నా, చెడగొట్టాలన్నా "ఫోన్ పే" వాడాల్సిందే
- ➡ సిబ్బంది ఆసరాతో ఆన్లైన్ అక్రమార్జన
- ➡ మరి ఎవరి వాటా ఎంత?
- ➡ డిజిటల్ పేమెంట్ చేతకాని వారి సంగతేంటి?
- ➡ ఉన్నతాధికారులు చర్యలు తీసుకునే పరిస్థితి ఉందా?

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** ప్రభుత్వాలు డిజిటల్ పేమెంట్లను ఎంకరేజ్ చేస్తూ, లావాదేవీలన్నీ డిజిటల్ పేమెంట్ లోనే జరగాలని ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం, మరియు ఇతర డిజిటల్ పేమెంట్ కోసం వినియోగించమని ప్రజలకు చెప్తుంటే, ప్రజలు ప్రభుత్వ ఆదేశాలను పట్టించుకుంటున్నారో లేదో తెలియదు కానీ ఒంటిమిట్ట తాహసిల్దార్ కార్యాలయంలో మాత్రం డిజిటల్ పేమెంట్ లేనిదే ఫైలు ముందుకు కదిలే పరిస్థితి కనిపించడంలేదని ఒంటిమిట్ట మండల ప్రజలు కోడైకూస్తున్నారు. ముఖ్యంగా ప్రతి మిగతా 2లో

ఒంటిమిట్ట తహసీల్దారు కార్యాలయంలో రోజువారీ "డిజిటల్" పేమెంటులే తహసీల్దారు విధులను నిర్దేశిస్తున్నాయని ప్రజలు భగ్గుమంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ సేవలను అందరికీ అందుబాటులోకి తేవాలని వాట్సాప్ ద్వారా ప్రజలకు చేరువ అవుతుంటే ఆ ఒరవడిని అందిపుచ్చుకున్న ఒంటిమిట్ట తహసీల్దారు కార్యాలయం ఫోన్ పే ద్వారా అక్రమార్కులకు చేరువ అవుతోందని ఆరోపిస్తున్నారు. చిల్లర మొత్తాలను తన డిజిటల్ అసిస్టెంట్ ఫోన్ పేలో పంపిస్తే వాళ్ల పని చక్కబెట్టేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొందరు తమ పనులు చేయాలని ఫోన్ పేలో డబ్బులు పంపుతుంటే మరికొందరు పక్కనోళ్ల పని చెడగొట్టాలని పంపుతున్నట్లు సమాచారం.

# వ్యక్తిగత ప్రతిష్టకంటే అభివృద్దే ముఖ్యం



**-వీరబల్లి మండలంలో ఓదివీడులో పలు అభివృద్ధి పనులు,,**

**-మినీ గోకులాలు ప్రారంభించిన చమర్తి**

**-ఓదివీడు కస్పా ఎర్రంరాజుగారిపల్లిలో 8.50 లక్షల నిధులతో సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన**

**-చమర్తికి భారీగా ఘన స్వాగతం పలికిన ఓదివీడు గ్రామ ప్రజలు**

**వీరబల్లి,మేజర్ న్యూస్:** వ్యక్తిగత ప్రతిష్ట కంటే గ్రామాలు అభివృద్ధి చెందినపుడే తనకు చాలా ఆనందం కలుగుతుందని రాజంపేట పార్లమెంటు టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. సోమవారం ఓదివీడు పంచాయితీ నందు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హయాంలో చంద్రన్న సారధ్యంలో వీరబల్లి మిగతా 2లో





# రాజంపేట మున్సిపల్ కమిషనర్‌పై సస్పెన్షన్ వేటు




**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్:** రాజంపేట మున్సిపల్ కమిషనర్ బి.నాగేశ్వరరావును సస్పెండ్ చేస్తూ రాష్ట్ర మున్సిపల్ పట్టణాభివృద్ధిశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. విధుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం, ప్రభుత్వ ఆదేశాలు ఖాతరు చేయకపోవడం, క్షేత్రస్థాయిలో పర్యటించకుండా కార్యాలయనికే పరిమితం కావడం, ఇతర కారణాలతో మున్సిపల్ కమిషనర్ను సస్పెన్షన్ చేశారు. ఈయన గతంలో నెల్లూరు లో పని పనిచేస్తుండగా అక్కడ కూడా ఇదే తీరు ఇదే వ్యవహారం వివాదాస్పదమైన వ్యవహారాలతో ఉండేవాడిని సమాచారం ఈయన ఒకరోజు కార్యాలయంకు హాజరైతే వారం రోజులు లీవ్ పెడతారనేది నానుడిగా మారిపోయింది. ఈయన ఇక్కడ పనిచేస్తున్నంతకాలం సరైన పనితీరు లేకుండా వ్యవహరించేవాడని ప్రజల్లో తీవ్ర విమర్శలు వెలువడ్డాయి ఇలాంటి అధికారి చేత రాజంపేట మున్సిపల్ అస్తవ్యస్తంగా మారిందని సిబ్బంది చేత సరిగ్గా పని చేయించేవాడు కాదని అసలు ఆయన ఎప్పుడు విధుల్లో ఉంటాడో ఎప్పుడు విధుల్లో ఉండడో తెలియకుండా ఉండేదని ప్రజల్లో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొన్నారు విధుల పట్ల అలసత్వం వహిస్తూ రాజంపేట పట్టణ పరిశుభ్రతను పట్టించుకునే వాడు కాదని పలువురు ప్రజలు కొందరు అధికారులు కూడా గుసగుసలాడుతున్నట్లు సమాచారం. ఇలాంటి మరెన్నో కారణాల చేత ఈయనకు రాష్ట్ర పట్టనాభివృద్ధిశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కొద్దిసేపటి క్రితం ఉత్తర్వులు జారీ చేశారు.

సూర్య

మంగళవారం
18 ఫిబ్రవరి 2025

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి విజయం ఖాయం

**- టిడిపి మైనార్టీ నాయకులు పఠాన్ ఖాదర్ ఖాన్ ధీమా**



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల పట్టభద్రుల కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గెలుపుకు మద్దతుగా రాష్ట్ర టిడిపి పార్టీ ఆదేశాల మేరకు పోతపోలు మాజీ సర్పంచ్ మైనార్టీ నాయకులు పఠాన్ ఖాదర్ ఖాన్ ప్రచారంలో పాల్గొన్నారు.సోమవారం తెనాలి,వేమూరు నియోజకవర్గాల్లో ఎన్నికల పరిశీలకులు రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్,రెండు జిల్లాల తెలుగుదేశం పార్టీ ముస్లిం నాయకులతో కలసి ఎన్నికల ప్రచారంలో మదనపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకులు పఠాన్ ఖాదర్ ఖాన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎనిమిది నెలల కాలంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ మద్దతు కోరడం జరిగిందన్నారు.విజ్ఞులైన పట్టభద్రులు కూటమి ప్రభుత్వానికి అండగా నిలచి గెలిపించాలని కోరారు.

## మామిడి పండ్ల కవర్ల వినియోగంపై రైతులకు అవగాహన సదస్సు



**రామాపురం మేజర్ న్యూస్:** మామిడి పండ్లకు కవర్ల వినియోగంపై రైతులకు ఉద్యానవన శాఖ అధికారి టి నాగమణి అవగాహన కల్పించారు. మండలంలోని నల్లగుట్టపల్లి గ్రామంలో సోమవారం మామిడి రైతులకు మామిడి పండ్ల కవర్లు వాడకంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మామిడికాయలు పెద్ద నిమ్మకాయ సైజు రాగానే మామిడికాయకు కవర్లు తొడగడం వల్ల కాయ నాణ్యమైనదిగా ఉండి ఎగుమతి చేయడం వల్ల అధిక ధర లభిస్తుందన్నారు పండు ఈగ కాయ తెగులు పురుగులను నివారించుకోవచ్చు అన్నారు మామిడికాయలను ఎక్కువకాలం చెట్టుపైనే నిల్వ చేసి మంచి ధర వచ్చినప్పుడు అమ్మకానికి వీలవుతుందని వివరించారు మామిడికాయలకు కవర్లు ఎకరానికి 4000 కవర్లు అవసరం ఉంటుందని ఒక ఎకరానికి కవర్ కట్టుకోవడానికి రైతుకు 50% సబ్సిడీతో ఉద్యాన శాఖ 4 వేల రూపాయలు అందజేస్తుందన్నారు మామిడి రైతులు తమ గ్రామాల్లోని రైతు సేవ కేంద్రం సహాయకులతో సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని రైతులకు సూచించారు ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి వై నాగమణి రైతు సేవా కేంద్ర సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## బోయనపల్లి చౌడేశ్వరి దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు



**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్:** రాజంపేట మండలం బోయినపల్లి కడప చెన్నై ప్రధాన రహదారి ఆనుకొని ఉన్న చౌడేశ్వరి దేవి ఆలయంలో సోమవారం ఆలయ ప్రధాన అర్చకులు రోహిత్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాఘమాసం మూడవ సోమవారం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక శివలింగం ఏర్పాటు చేసి శివలింగానికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమాలకు అన్నమాచార్య ఇంజనీరింగ్ విద్యాసంస్థల విద్యార్థిని విద్యార్థులు భక్తులు పెద్ద ఎత్తున హాజరై శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ గాయాలు




**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండలంలోని బస్టాండ్ కూడలి సమీపంలో సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు ప్రాంతంలో మాధవరం నుండి తాళ్లపాక కు ప్రసాద్, శ్రీ కళలు వెళ్తున్న ఏపీ 04 బిఎన్ 8786 నెంబర్ గల ద్విచక్ర వాహనం ని వెనుక వైపు వస్తున్న ఏపీ40 డీటీ 2389 నెంబర్ గల కారు వేగంగా వచ్చి ఢీ కొనడంతో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న భార్యాభర్తలు కింద పడడం జరిగిందని అందులో భర్త ప్రసాద్ కు తీవ్ర రక్తస్రావం కావడం జరిగింది, మెరుగైన చికిత్స కొరకు రాజంపేటకు తరలించగా అక్కడ నుండి తిరుపతికి తీసుకువెళ్ళమని తెలపడం జరిగిందనీ అన్నారు. భార్య శ్రీకళ కు స్వల్ప గాయాలు అయినట్లు నిర్ధారణ జరిగిందని నందలూరు పోలీస్ వారు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది అని అన్నారు.



## ఆర్టీసి బస్సులతోనే సురక్షిత ప్రయాణం : ఎమ్మెల్యే

**(మొదటి పేజీ తరువాయి)**బాషా మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థలో ఉద్యోగులు కష్టపడి పనిచేసి సంస్థను అభివృద్ధి పథంలో నడిపించడానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.మదనపల్లి-1,2 డిపోలకు మరో 25 కొత్త బస్సులు వస్తాయని తెలిపారు.అలాగే డిపో మేనేజర్లు అమరనాథ్,వెంకట రమణ రెడ్డిలు మాట్లాడుతూ ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలతో సురక్షితంగా గమ్యస్థానం చేర్చడానికి కొత్త ఆర్టీసీ బస్సులు దోహదపడతాయన్నారు.ఆర్టీసీ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకొని సంస్థ మనగడకు అండగా నిలవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రెండు డిపోలకు చెందిన ట్రాన్స్పోర్ట్ అసిస్టెంట్ మేనేజర్లు,రెండు డిపోల యూనియన్ నాయకులు,టిడిపి నాయకులు జెసిబి మధుసూదన్ రెడ్డి,బీదం గురునాథ్ యాదవ్,జెసిబి వేణు,జీవి నాయుడు,పూలకుంట్ల హరిబాబు మంజునాథ్,ఆర్టీసీ ఉద్యోగులు,ప్రయాణికులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత ప్రతిష్ట కంటే అభివృద్దే ముఖ్యం

**(మొదటి పేజీ తరువాయి)**మండలంలో అభివృద్ధి ప్రదానం అనే మాటే మంత్రంగా చేసుకొని ముందుకు వెళ్తున్నామని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. సోమవారం వీరబల్లి మండలం ఓదివీడు కస్పా నందు నిర్మించిన మినీ గోకులాలు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రారంభోత్సవానికి విచ్చేసిన జగన్మోహన్ రాజు ను ఆయా గ్రామాల ప్రజలు భారీ ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఓదివీడు కస్పాకు ఐదు లక్షలు, ఎర్రంరాజుగారిపల్లె కు మూడున్నర లక్షలు తో సిమెంట్ రోడ్లకు భూమి పూజ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు భానుగోపాల్ రాజు. టిడిపి సీనియర్ నాయకులు రెడ్డప్ప రెడ్డి. సురేంద్రారెడ్డి. రాజా నాయుడు. భూషణయ్య నాయుడు. మట్లి సర్పంచ్ నాగార్జున చారి. ఓదివీడు సుధాకర్. బీసీ నాయకులు చలపతి. రామచంద్ర. శ్రీనివాసులు. మాజీ సర్పంచ్ వెంకట



రామరాజు. గ్రామ టిడిపి అధ్యక్షుడు సిద్దిరాజు. రాచరాయుడు. రాజేంద్ర. నందకుమార్ నాయుడు. నాగ సుబ్బయ్య నాయుడు. మాజీ సర్పంచ్ వెంకటరమణ. భాస్కర్ రాజు. దుర్గం ఆంజనేయులు. రవిరాజు. నాగప్ప మధు.మండల అధికారులు పంచాయతీరాజ్ ఏఈ నాగుల్ మీరా. ఏపీవో నాగరాజా. పంచాయతీ సెక్రెటరీ పద్మజ. పశు వైద్యాధికారి నాగరాజ. మరియు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగినది.

## వైభవంగా రంగనాథుని రథోత్సవం

**(మొదటి పేజీ తరువాయి)** ప్రత్యేక పూజలు నిర్వహించి వైయస్ మనోహర్ రెడ్డిని దుశ్శాలువతో సత్కరించడం జరిగింది. వాటిలో భాగంగాపులివెందుల జడ్జి కుటుంబ సమేతంగా అలాగే డిఎస్పీ సిఐలు ఎస్సైలు పోలీసు వారు ఉభయ దారులు అన్ని డిపార్ట్మెంట్ ఆఫీసర్లు పూజలు నిర్వహించారు .వీరందరికీ ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చింతకుంట సుధీర్ రెడ్డి ఆలయం వెంకటరమణ భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పట్టుదితమైన ఏర్పాట్లు చేసి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వాహకులు



పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## "డిజిటల్ పేమెంట్స్"

**(మొదటి పేజీ తరువాయి)**అధికారి డిజిటల్ పేమెంట్ ను లంచాల రూపంలో ఉపయోగిస్తున్న తీరు చూస్తుంటే రెవిన్యూ శాఖ పేరును సార్థకం చేస్తూ ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ ప్రజలకు సేవ చేయాల్సిన చోట డిజిటల్ పేమెంట్ తో ప్రజలను పట్టి పీడిస్తున్నారు.

**కార్యాలయం లో వారిదే బెస్ట్ ఫోన్ పే,,,,**

ఒంటిమిట్ట తహసీల్దార్ కార్యాలయంలో బెస్ట్ డిజిటల్ అవార్డు ఎవరిది అంటే డిజిటల్ పనులు చేసే అధికారిది అని మాటలు వినిపిస్తున్నాయి. ఆన్లైన్ ఎక్కించాలన్న, సర్టిఫికెట్లను చేయాలన్న డిజిటల్ పేమెంట్ లు చేయాల్సిందే. మరి ఈ పేమెంట్లలో మండల స్థాయి అధికారికి ఎంత, క్రింది స్థాయి అధికారులకు ఎంతో తెలియదు కానీ ఒంటిమిట్ట రెవెన్యూ శాఖ మాత్రం ఒంటి చేత్తో ప్రజల నుండి డిజిటల్ పేమెంట్లు వసూలు చేస్తూ నగదు రహిత కరప్షన్ ను దగ్గరుండి ప్రోత్సహిస్తుందని ప్రజలు కోడై కూస్తున్నారు.మరి లంచాల రూపంలో డిజిటల్ పేమెంట్ లు ప్రోత్సహిస్తున్న ఒంటిమిట్ట రెవిన్యూ సిబ్బంది నీ ఉన్నతాధికారులు అభినందిస్తారో లేక ప్రజలందరికీ డిజిటల్ పేమెంట్లు ఉండవు కాబట్టి వారి పనులు ఇబ్బందులు లేకుండా చేయించే బాధ్యత తీసుకుంటారో వేచి చూడాలి.

**కొసమెరుపు:** డిజిటల్ పేమెంట్ ల రూపంలో లంచాలు తీసుకుంటున్నారని ఉన్నతాధికారులకు సమాచారం ఫిర్యాదు చేసినా నేటికీ చర్యలు లేవని పలువురు ఒంటిమిట్ట ప్రజలు ఆరోపిస్తున్నారు. మరి ఎందుకు చర్యలు లేవు అధికారులకు సదరు డిజిటల్ పేమెంట్ దారులకు మాత్రమే తెలియాలి.

## రాష్ట్రంలో మహిళలకు భద్రత కల్పించే ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

**- తెదేపా రాజంపేట పార్లమెంట్ మహిళ ఉపాధ్యక్షురాలు దాసరిరాజు వాణి**



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వల్లే మహిళలకు భద్రత ఉంటుందని తెదేపా రాజంపేట పార్లమెంట్ మహిళ ఉపాధ్యక్షురాలు దాసరిరాజు వాణి ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కొన్ని నెలలైనా చెప్పిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ముందుకు తీసుకు వెళ్తున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని ఆమె అన్నారు. గత వైసిపి రాక్షస పాలనలో మనం ఎన్నో బడుగు ,బలహీన వర్గాల ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్న పరిస్థితులు మనకు తెలుసు,ఈరోజు కూటమి ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తూ నామినేటెడ్ పోస్టల్ లో కావచ్చు అలాగే ఇతర పోస్టులకు సంబంధించి మహిళలకు అత్యున్నత స్థానం కల్పించడం జరిగింది. మహిళలను కించపరిచే విధంగా గత ప్రభుత్వంలో వైసీపీ ఎంపీ చేసిన దురాగతం మనం చూసినదే, దళిత డ్రైవర్ ని చంపి డోర్ డెలివరీ చేసిన వైసిపి ఎమ్మెల్సీ ఘనత అది చూసాం, దిశ పోలీస్ స్టేషన్ ప్రారంభించిన రోజే ఆ స్టేషన్ కి కొద్ది మీటర్ల దూరంలోనే ఒక యువతిపై జరిగిన అఘాయిత్యం ఇప్పటికీ మర్చిపోలేకపోతున్నాం. . వాస్తవాలను తుంగలో తొక్కి వారి యొక్క స్వార్థ రాజకీయాల కోసం ఎక్కడైనా ఏదైనా సంఘటన జరిగితే దానికి కారణం ప్రభుత్వం పైన వేయడం నాగరికతగా మారిపోయింది ఈ వైసీపీ నాయకులకు. గుర్రంకొండ ప్యారం పల్లి లో జరిగిన ఘటన ఒక మహిళగా నేను చాలా ద్విగ్భ్రాంతికి గురయ్యాను. ఈ విషయంపై వెనువెంటనే విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి వర్యులు, విద్యాశాఖ మంత్రి, హోం మంత్రివర్యులు జిల్లా ఎస్పీ తో మాట్లాడి బాధితురాలకి అండగా ప్రభుత్వం ఉందని తల్లిదండ్రులకు ధైర్యం చెప్పి నిందితుడికి చట్టపరమైన, కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా బాధితురాలు తల్లిదండ్రులతో మాట్లాడి ఒక అన్నగా నా చెల్లికి నేను అండగా ఉంటానని మా యువ నాయకులు, మంత్రి నారా లోకేష్ వారికి ధైర్యం కూడా చెప్పడం జరిగింది. వైసిపి నాయకులు మాదిరిగా అక్కను వేధింపులు గురి చేస్తే మా అక్కని ఎందుకు ఇలా వేధించారని అడిగిన పాపానికి ఆ సోదరుడిని చిత్రహింసలకు గురిచేసిన ఘనత మీ పార్టీ నాయకులది అని గుర్తు చేస్తున్నా. వైసిపిమండల,జిల్లా, రాష్ట్ర మహిళా నాయకురాలు మైకు ముందుకు రాగానే ఏదో పూనకం వచ్చినట్టు అర్థంపర్థం లేని వ్యాఖ్యలు తెలియజేస్తున్నాను. మహిళల భద్రత, రక్షణ కల్పించే ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని తెలియజేస్తూ, వాస్తవాలు తెలియకుండా శవ రాజకీయాలు ఇప్పటికీ వైసీపీ నాయకులు మారకపోతే రాబోయే రోజుల్లో మరింత అట్టడుగు స్థాయికి తీసుకెళ్తామని ఈ సందర్భంగా తెదేపా రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షురాలు దాసరి రాజు వాణి తెలియజేశారు.

# పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిది



రాష్ట్ర పర్యావరణ గతివిధి సంయోజక్ ఆదిశేషయ్య

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పర్యావరణ సంరక్షణ గతివిధి సంస్థ ఆధ్వర్యంలో సోమవారం మదనపల్లిలో పర్యావరణ పరిరక్షణపై సమావేశంజరిగింది.ఈసమావేశానికి రాష్ట్ర పర్యావరణ గతివిధి సంయోజక్ ఆదిశేషయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని,ప్రతి మనిషి చెట్లు నాటి వాటిని సంరక్షించాలని,ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ కవర్లను వాడొద్దని,వాటికి ప్రత్యామ్నాయంగా గుడ్డ సంచులను ఉపయోగిం చాలని,నీటిని వృధా చేయకుండా,నీరు కాలుష్యం కాకుండా కాపాడ వలసిన బాధ్యత మన అందరిదని పేర్కొన్నారు. తర్వాత పర్యావరణం కోసం పనిచేస్తున్న వెల్ విషర్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు గిరీష్ ను సన్మానించడం జరిగింది.అనంతరం సొసైటీ కాలనీలో మొక్కలు నాటారు.ఈ కార్యక్ర మానికి పర్యావరణ సంరక్షణ గతివిధి జిల్లా అధ్యక్షులు సిద్దారెడ్డి అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో అపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి,ఏబీవీపీ జిల్లా ప్రముఖ్ ఆంజనేయ రెడ్డి, గోపాల కృష్ణారెడ్డి, జనార్ధన్, హరినాథ్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# రాజంపేట పట్టణ నూతన సిఐగా రాజా బాధ్యతలు



**రాజంపేట రూరల్, మేజర్‌న్యూస్ :** రాజంపేట పట్నం నూతన సిఐగా సోమవారం పి రాజా బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న సిఐ ఎల్లంరాజు రాయచోటి విఆర్‌కు బదిలీ కాగా నంద్యాల సిసిఎస్‌లో పనిచేస్తున్న రాజాను రాజంపేట సిఐగా బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం రాజంపేట పట్టణ పోలీస్ స్టేషన్లో సిఐగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సంద ర్భంగా బాధ్యతలు స్వీకరించిన నూతన రాజాను పట్టణ ఎస్సై లక్ష్మీప్రసాద్‌రెడ్డి, ఏఎస్ఐలు,హెడ్ కానిస్టేబుళ్లు,కానిస్టేబులు , ఐడ బ్ల్యూపీసీలు, హోంగార్డులుమర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలుఅందజేసిశుభాకాంక్షలుతెలియజేశారు.అనంతరం ఇక్కడి నుంచి బదిలీపై వెళ్తున్న ఎల్లంరాజుకు నూతన సి రాజా పట్టణ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఘనంగా సత్కరించి వీటి కోలు పలికారు.

# ఎన్.మునిగోపాలకృష్ణ సేవలకు దక్కిన అరుదైన గౌరవం

- శ్రీకృష్ణదేవరాయ జాతీయ అవార్డు ప్రదానం



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** తిరుపతి మహతి ఆడిటోరియంలో శ్రీకృష్ణదేవరా యలు జయంతిని పురస్కరించుకొని జాతీయ స్థాయిలో విశిష్ట సేవలు అందిస్తున్న ప్రముఖులకు నీఈట డాక్టర్ కె.వెంకటరావు ఆధ్వర్యంలో అవార్డుల ప్రదానోత్సవం జరిగింది.ఇందులో భాగంగా సోషల్ సర్వీసెస్,ప్రజా సేవలు, వయో వృద్ధులకు అందిస్తున్న సేవలను గుర్తిస్తూ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుఅన్నమయ్య జిల్లా అధ్యక్షులు,మదనపల్లె అధ్యక్షులు ఎన్.ముని గోపాలకృష్ణకు శ్రీకృష్ణదేవ రాయ అవార్డు ప్రదానం చేసి ఘనంగా సన్మానిం చారు.ఈ సందర్భంగా ఎన్.ముని గోపాల కృష్ణ,వారిసతీమణి శ్రీమతి ధవలక్ష్మిలను శాలువ, పుష్పగుచ్ఛం, జ్ఞాపిక, శ్రీకృష్ణ దేవరాయల కాంస్య విగ్రహం,శ్రీకృష్ణదేవ రాయలు మెడల్,శ్రీకృష్ణ దేవరాయల అవార్డు సర్టిఫికెట్,కిరీట ధారణతో ఘనంగా సన్మానించి వారు నిస్వార్థంగా అందిస్తున్న సేవలను ప్రశంసిం చారు.ఈ వేడుకను పురస్కరించుకొని ప్రొఫెసర్ శ్రీనివాసులు,డాక్టర్ గొల్లపూడి తిరుపతి రావు,డాక్టర్ ముని రత్నమయ్య, ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ చంద్ర శేఖర్,సెక్రటరీ కరుణాకర్, కోశాధికారి ఉస్మాన్ సాహెబ్,ఉపాధ్యక్షులు జగన్ మోహన్,ఆర్గనైజర్‌కృష్ణమూర్తి,నాగరాజ,నవల రచ యిత టి.యస్.ఏ కృష్ణ మూర్తిలు ముని గోపాలకృష్ణ దంపతులకు శుభాకాంక్షలు తెలి పారు.ఈ సందర్భంగావారు మాట్లా డుతూ తమసేవలను గుర్తించి అవార్డు ప్రధానం చేయ డం వెనక మీ అందరి సహాయ, సహకారాలు ఉండటం వల్లనే ఇది సాధ్యమైందన్నారు.భవిష్యత్తులోను అందరి సహాయ, సహకారాలు ఇలాగే అందించాలని ఆకాంక్షించారు.

# బీజేపీ మదనపల్లె రూరల్ - 1 అధ్యక్షుడిగా టి.వెంకటరమణారెడ్డి



- పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని వెల్లడి

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ మదనపల్లె అసెంబ్లీ రూరల్ -1మండల అధ్యక్షుడిగా రామిరెడ్డిగారిపల్లికి చెందిన తరిగొండ వెంకట రమణారెడ్డిని కార్యకర్తలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సోమవారం సొసైటీ కాలనీలోని పార్టీ కార్యాలయం నందు జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి ప్రశాంత్,ఆకుల కృష్ణమూర్తిలు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎల్లంపల్లి ప్రశాంత్ మాట్లాడుతూ రాబోయే కాలంలో వెంకటరమణారెడ్డి అధ్య క్షతన మండలంలో భారతీయ జనతాపార్టీ శక్తివంతంగా తయార వుతుందనిధీమావ్యక్తం చేశారు. పార్టీకి ఆయన చేసిన సేవలకు ప్రాధాన్యత లభిం చడంశుభసూచికమన్నారు.అన్ని కులాలను వర్గాలని కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి బిజెపి నాయకుడు, కార్యకర్తపైన ఉందన్నారు.అనంతరం వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు ఎంతో గొప్పవన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలో భారతదేశం అభివృద్ధి పథంలో పయనిస్తోందన్నారు.దేశంలో బిజెపి తిరుగులేని శక్తిగారూపొందుతో ందన్నారు.ఇటీవల ఢిల్లీ ఎన్నికల ఫలితాలే ఇందుకు నిదర్శన మన్నారు. తనను మం డల రూరల్ -1 అధ్యక్షుడిగా నియమిం చినందుకు పార్టీ అధిష్టానా నికి,ఇందుకు సహకరించిన స్థానిక నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతు న్నానన్నారు.పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుం డా పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఇందులో భాగంగావెంకటరమణారెడ్డినిశాలువా, పూలమాలల తో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు పచ్చిపాలవసంత్‌కుమార్,భగవాన్,పిల్లస్వామి నాయ క్,భువనేశ్వరి సత్య,బొజ్జప్ప,గంధర్వ రెడ్డి,మఠం కిరణ్‌కుమార్,వరదారెడ్డి,నారదరెడ్డి, శబరినాథ్, శ్రీకాంత్‌పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



బస్టాండ్‌లో నిరుపయోగంగా ఉన్న నీటి శుద్ధి యంత్రం

# నిరుపయోగంగా మంచి నీటి ఉపయోగ యంత్రం

**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండలంలోని బస్టాండ్ ఆవరణలో నిర్మించిన నీటి శుద్ధి చేసి ప్రజలకు మంచి నీరు అందించే పథకం కొని వేల రూపాయల కింద ఏర్పాటు చేసిన ఈ యంత్రం నిరుపయోగంగా బస్టాండ్‌లో దర్శనం ఇస్తుంది. నిర్మాణాలు ఘనం ఉన్నా వాటిని ప్రజలకు అందుబాటులోకి తేవడంలో పంచాయతీ కార్యదర్శి విఫలం అయ్యాడు అని ప్రజలు విమర్శిస్తున్నారు. కార్యాలయానికి పరిమితం అయిన కార్యదర్శి పంచాయతీలోని సమస్యలు ఎప్పటికప్పుడు అంచనా వేయడం లేదని అంటు న్నారు. రానుంది ఎండాకాలం కాలం కావడం వల్ల ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఈ నీటి శుద్ధిచేసిన తాగునీరు యంత్రాన్ని ఉపయోగం లోనికి తేవాలి అని కోరుకుంటున్నారు. రెడీ చేసిన ఉన్న దానికి తాళాలు వేసి బందిచి పెట్టడం వల్ల ఎవరికి ఉపయోగం లేకుండా పోవడం జరుగుతుందని ప్రయాణికులు అన్నారు. ఇలా సుమారు రెండు సంవత్సరాల నుండి ఉందని, నందలూరు బస్టాండ్ నుండి కొన్ని వందల మంది ప్రయాణికులు రోజు ప్రయాణం కొనసాగిస్తూ ఉంటారు వారికి అనువుగా ఈ మంచినీటి యంత్రాన్ని ప్రారంభించి ఎండాకాలం నుంచి ఏర్పడే దాహార్తి తీర్చాలని కోరుకుంటున్నారు.

# సుపరిపాలనే మా ధ్యేయం

మా గురువుకు ఎప్పుడూ విధేయుడునే:ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్



**రైల్వేకోడూరు (రూరల్) మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు నియోజకవర్గ సుభిక్ష పాలనే అందుకు తన రాజకీయ గురువు రూపానంద రెడ్డికి ఎప్పుడు వీర విధేయుడునే లేనని రైల్వే కోడూరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ అన్నారు. సోమవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మంగళ వారం తన జన్మదినాన్ని పుర స్కరించుకుని అన్ని దేవాల యాల్లో నియోజకవర్గ ప్రజలు సుఖ శాంతులతో వర్ధిల్లాలని ప్రత్యే కంగా పూజలుచేస్తున్నట్లుఅరవ శ్రీధర్ తెలి పారు. ముఖ్యంగా తనకు రాజకీయ బిచ్చ పెట్టిన కుడా చైర్మన్ టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి కుటుంబానికి వీర విధేయుడిగా ఉంటూ వారి సేవకు అంకితభావంతో పని చేస్తానని అన్నారు. బాల్య దశలోనే రైల్వే కోడూరు నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా నిలబెట్టి రూపానంద రెడ్డి తన ఆశయాన్ని నెరవేర్చారని, అందులో భాగంగా తమ కుటుంబానికి ఎప్పుడు రుణపడి ఉండి వారి సేవకు పాత్రుడి అవుతానని ఆయన అన్నారు. గతంలో 15 సంవత్సరాలు రాజ కీయ అనుభవం ఉన్న నేతలు కేవలం కల్లబొల్లి మాటలతోనే కాల యాపన చేశారని ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన కళ్యాణ్ ల ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం విజయ వంతంగా ఎన్నికలలో ఇచ్చిన హామీలను అంచెలంచెలుగా నెరవేరుస్తున్న తమ అధి నాయకుడు రూపానంద రెడ్డికి ఎన్ని జన్మలెత్తినా ఆయన రుణం తీరదని అరవ శ్రీధర్ అన్నారు. అందుకే తన జన్మదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ ప్రజలకు అన్ని దినాలు ప్రజాసేవకు పనిచేస్తానని బాల్య దశ నుంచే రూపానంద రెడ్డి ఆశయాలకు అనుగుణంగా ఉంటానని ఐదు సంవత్సరాలు రైల్వేకోడూరు నియోజవర్గాన్ని అభివృద్ధికి పరుగులు తీసే విధంగా ప్రజాసేవకే అంకితభావంతో పనిచేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు యూత్ రథసారథి ముక్కా సాయి వికాస్ రెడ్డి, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూకు హాజరవ్వండి

ఎంపీడీవో సిహెచ్ నాగార్జున



**రైల్వే కోడూరు (రూరల్) మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలో కేటాయించిన బిసి కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారందరూ ఫిబ్రవరి 19వ తేదీన బుధవారం ఉదయం 10.30 గంటలకు ఇంటర్వ్యూకు హాజరుకావాలని ఎంపీడీవో సిహెచ్ నాగార్జున రావు తెలిపారు. ఇంటర్వ్యూ అందరి సమక్షంలో అన్ని బ్యాం కులకు సంబంధించిన మేనేజర్లు, ప్రతినిధుల సమక్షంలో ఇంటర్వ్యూ జరుగుతుందని తమ అప్లికేషన్ ఒరిజినల్ సర్టిఫికెట్లు ఆధార్ కార్డు, పాన్ కార్డు తీసుకొని రావాలని ఎంపీడీవో నాగార్జున రావు తెలియజేశారు.

# 19వ తేదిన బి.సి.కార్పోరేషన్ రుణాలకు దరఖాస్తు అభ్యర్థులకు ఇంటర్వ్యూలు



**సిద్దవటం మేజర్‌న్యూస్ :** సిద్దవటం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు సిద్దవటం పరిధిలో ఆన్లైన్ నందు బి.సి. కార్పొరేషన్ క్రింద రుణాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారు లకు ఈ నెల 19వ తేదిన ఉదయం 10.30 గంటలకు ఇం టర్వ్యూలను నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ ఫణిరాజ కుమారి తెలిపారు. సోమవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ బి.సి. కార్పొరేషన్ కింద రుణాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు సదరు ఇంటర్వ్యూల ప్రక్రియలో తమ దరఖాస్తుతో పాటు ప్రభుత్వము నిర్దేశించిన ఇతర ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని ఆమె తెలిపారు.

# ఘనంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం





**సిద్దవటం మేజర్ న్యూస్ :** శ్రీశైలానికి దక్షిణ ద్వారమైన జ్యోతి సిద్దవటేశ్వర స్వామి ఆలయంలో శ్రీశైల దేవస్థాన సహాయ కార్యనిర్వాహణాదికారి సాయి కుమారి, ఆలయ పర్యవేక్షకులు నాగేశ్వరావు, గుమస్తాసాయికుమార్‌లఆధ్వర్యంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామికికళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. సిద్దవటం మండలంలోని జ్యోతి గ్రామం లో వెలసిన జ్యోతి సిద్దవటేశ్వర స్వామి ఆలయంలో శివపార్వతుల ఉత్సవ విగ్రహాలకు కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. శ్రీశైలం దేవస్థానం ఈఓ ఎం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో లోక కళ్యాణర్థం శ్రీశైల భ్రమరాంభ సమేత మల్లికార్జున స్వామి ఉత్సవ మూర్తులకు మాఘమాసంలో రోజు సోమవారం రాత్రి వేద పండితులు జ్యోతి స్వరూప్, శరత్ శర్మ, ఎం అడివయ్య, పవన్ కుమార్ శర్మ, శివరామ క్రిష్ణ శర్మ, చంద్రశేఖర్ ఆరాధ్య కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి గణపతిపూజ,మహాన్యాసకపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, మహా యంత్ర జపం, మహా రుద్ర హెామంఉదయంజరిగాయి.అమ్మవారికి కుంకు మార్చన వంటి పూజలు నిర్వహించి వేదపండితుల వేద మంత్రాలతో మంగళ వాయిద్యాల మధ్య స్వామి వారి లీలా కళ్యాణం రంగ రంగా వైభవంగా జరిగింది. కళ్యాణమహోత్సవానికివిచ్చేసినభక్తులకు స్థానికులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి...ప్రాణదాతలుగా మారండి

– హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకులు అబూబక్కర్ సిద్ధిక్ పిలుపు



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని స్థానిక మధుర మీనాక్షి డిగ్రీ కళాశాలలో హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు.రక్తదాన శిబిరంలో 33 మంది విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.100 మంది విద్యార్థినులకు ఉచిత రక్త వర్గీకరణ పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్ధిక్ మాట్లాడుతూ రక్తం కొరత లేకుండా ఏ ప్రాణం పోకూడదని రక్తదానంపై అవగాహన రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు.కార్యక్రమ నిర్వహణకు బి.కొత్తకోట సంస్థ సభ్యులు ఫయాజ్,ఆరిఫ్ లు ఎంతో కృషిచేశారని పేర్కొన్నారు. మధుర మీనాక్షి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ బాబు మాట్లాడుతూ చదువుతోపాటు సేవా కార్యక్రమాల్లో కూడా ముందు ఉండాలని 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని,హెల్పింగ్ మైండ్స్ సంస్థ సేవలు అందరికి ఆదర్శనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఎం.ఎన్. చంద్రశేఖర్ రెడ్డి, కరస్పాండెంట్ జావేద్,ప్రిన్సిపాల్ పి.రమేష్ బాబు,వైస్ ప్రిన్సిపాల్ రేష్మ,అధ్యాపక బృందం హెల్పింగ్ మైండ్స్ సభ్యులు ఫయాజ్,ఆరిఫ్ ,శీను,విష్ణు,సుమంత్,శ్రీదేవి, ఇంతియాజ్, ఉస్మాన్, వాలంటరీ బ్లడ్ బ్యాంక్ బాలచంద్ర నాయుడు,ల్యాబ్ టెక్నీషియన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధాలతో అనేక అనర్థాలు...తల్లి లాంటి భూమాతను రక్షించుకోవాలి

– ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పిలుపు – మదనపల్లె పట్టణంలో సేవ్ ఎర్త్ – నో వార్ ర్యాలీ




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :**
భూమాతను రక్షించుకోవాల్సిన ఆవశ్యకత,యుద్దాల వల్ల కలిగే అనర్థాలు విద్యార్థులు అవగాహన కలిగి వుండాలని ఎమ్మెల్యే షాజహాన్ బాషా సూచించారు.ప్రయివేటు విద్యాసంస్థల ఆధ్వర్యంలో సేవ్ ఎర్త్ – నో వార్ అవగాహన కార్యక్రమం మదనపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ ప్రస్తుతం విపరీతంగా పెరిగిపోయిన సాంకేతిక పరిజ్ఞానం వల్ల లాభాల కంటే నష్టాలే ఎక్కువగా ఉన్నాయన్నారు. రోజు రోజుకు పెరిగిపోతున్న వాతావరణ కాలుష్యంతో మానవాళి మనుగడకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందన్నారు.విపరీతంగా బోర్లు వేయడం, భూతాపం పెంచే కార్యక్రమాలతో అపారమైన నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు.అదేవిధంగా యుద్ధాల వల్ల అనేక నష్టాలు జరుగుతా యన్నారు. ఇటీవల రష్యా – ఉక్రేయిన్ దేశాల మధ్య జరిగిన యుద్ధంలో వేలాది మంది మృతి చెంద డం,అపార నష్టం వాటిల్లడమే ఇందుకు నిదర్శన మన్నారు.నేటి యువత మత్తు పదార్థాలకు దూ రంగా వుండాలని సూచించారు. మత్తు పదార్థాల కారణంగా విచక్షణ కోల్పోయి ప్రవర్తిస్తున్నారని అన్నారు.అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో విజయ భారతి హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు,జ్ఞానాంబికకాలేజ్‌కరస్పాండెంట్ రాట కొండ గురుప్రసాద్,పోర్డు లలితమ్మ,చైతన్య సర్వీస్ సొసైటీకవితారాణి, జ్ఞానోదయ హైస్కూల్ కామకోటి ప్రసాదరావు, టిడిపి నాయకులు బాలు స్వామి, బొమ్మిశెట్టి పురుషోత్తం,బీదం గురునాథ్ యాదవ్, తమ్మిశెట్టిరామకృష్ణ,గౌస్‌ఆజాం,ఆర్.ఆర్. వీధి బాబా,పూలకుంట్లహరిబాబుతదితరులు పాల్గొన్నారు.

# చట్ట పరిధిలో ప్రజా సమస్యలు వేగంగా పరిష్కరించాలి

ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు

**రాయచోటి రూరల్, మేజర్‌న్యూస్ :**
అన్నమయ్య జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించిన అన్నమయ్య జిల్లా ఎస్పీ .వి. విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ సోమవారం ""ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జిల్లా నలుమూలలనుంచి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖా ముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటు ంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులకు వేధింపులు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ–ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్ లైన్ మోసం, ప్రేమపేరుతో మోసం,ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపైసంబంధితపోలీసుఅధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకుని, తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపవలెనని ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు.వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరి స్తామని ఎస్పీ గారు తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలుజిల్లాలోనిపోలీస్‌స్టేషన్లో,సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చని సూచిం చారు. సదరు ఫిర్యాదులను "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని, జిల్లా ఎస్పీ .వి.విద్యాసాగర్ నాయుడు తెలిపారు. మదనపల్లి టౌన్ బసినకొండ జన్మభూమికాలనీకేదారేశ్వరి దేవాలయంలో నివాసం ఉంటున్న మాండలిక వెంకటశాస్త్రి , నడవలేని స్థితిలో తన సమస్యను ఎస్పీకి చెప్పుకొనుటకు, జిల్లా



పోలీసు కార్యాలయానికి రావడం జరిగింది, విషయం తెలుసుకున్న ఎస్పీ తన ఛాంబర్ నుండి బాధిత శాస్త్రీవద్దకు చేరుకుని ఆతని సమస్యపై ఆరాతీశారు. నిమ్మనపల్లి మండలం బండ్లపై పరిధిలోని జాండ్రబైలు గ్రామ పొలాల్లో తనకు వ్యవసాయ భూమి ఉన్నట్లు, మా బంధువులు సాగు చేయుటకు వెళితే కొందరు వ్యక్తులు అడ్డుకుంటున్నారని,బెదిరిస్తున్నారని, తనకు న్యాయం చేయాలని ఎస్పీకి ఫిర్యాదు చేశారు. వివరాలు తెలుసుకున్న జిల్లా ఎస్పీ చట్ట పరిధిలో వారికి న్యాయం చేయాలని మదనపల్లి డిఎస్పీ ని ఆదేశించారు.

# సేంద్రియ పంటల కూరగాయలే అందరికీ శ్రీరామరక్ష

ఏపీవో అంజనప్ప



**తంబళ్లపల్లె ఫిబ్రవరి 17 మేజర్‌న్యూస్ :** క్రిమిసంహారక మందులతో పండించే కూరగాయలతో ఆరోగ్యం హరిస్తుందని ప్రతి ఒక్కరు సేంద్రియ ఎరు వులతో పండించే ఆకుకూరలు, కూరగాయలు, పంటల పలసాయమే ప్రతి ఒక్కరి ఆరోగ్యానికి శ్రీరామరక్ష అని ఏపీవో అంజనప్ప హితవు పలికారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయావరణంలో సేంద్రియ ఎరువులతో ఏర్పాటు చేసిన కూరగాయలు, పండ్లు, తిను బండారాలు స్టాల్ పరిశీలించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ పంట సాగుదారులు సుగుణ, సునీత, రెడ్డప్ప, నిజాముద్దీన్ లు మాట్లాడుతూ మండలంలో ప్రకృతి వ్యవసాయంపై నాలుగు గ్రామాలలో పైలెట్ ప్రాజెక్టులు ఏర్పాటు చేసి సేంద్రియ ఎరువులతో అన్ని రకాల పంటలను పండించి అందరికీ పరిచయం చేస్తున్నట్లుచెప్పారు.ప్రతిసోమవారంఎంపీడీవో కార్యాలయంలో అవసరమైన ప్రతి ఒక్కరు ప్రకృతి వ్యవసాయం తో పండించిన కూరగాయలు, చిరుధాన్యాల వంటకాలు, పండ్లు సరసమైన ధరకు కొని తమ ఆరోగ్యం కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చిన్న రెడ్డప్ప, మాజీ సర్పంచ్ శంకర, నిజాముద్దీన్, అల్లావుద్దీన్,ఎంఆర్పిఎస్ వెంకటప్ప, సురేంద్ర, చిన్న రెడ్డి, రెడ్డప్ప మహిళలు పాల్గొన్నారు.

# మండల తహశీల్దార్‌గా పుల్లారెడ్డి బాధ్యతలు



**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు మండల నూతన తహసిల్దార్‌గా వి. పుల్లారెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన రాయచోటితహసిల్దార్‌గాపని చేసిన అనుభవం కలిగిన వ్యక్తి. నందలూరులోపనిచేసినతహసిల్దార్‌అమర్నాథ్‌నిమ్మనపల్లికి బదిలీ కావడం జరిగింది. అమర్నాథ్ తహసిల్దార్ ను రెవెన్యూ సిబ్బంది ఘనం గా సన్మానించారు . నూతన తహసిల్దార్ పుల్లా రెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలు పరిష్కారం దిశ ముందుకు పోవడం జరుగుతుంది అని అన్నారు.

# కన్నులపండుగలా శ్రీవరసిద్ధి వినాయకుని కళ్యాణం

– హాజరైన తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు



**మదనపల్లెటౌన్,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని నీరుగట్టు వారిపల్లి, రామిరెడ్డి లేఅవుట్ నందు వెలసిన శ్రీవరసిద్ధి వినాయక స్వామి ఆలయం 18వ వార్షి కోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి.ఇందులో భాగంగా సోమవారం స్వామివారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగలా జరిగింది. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు తెలుగు యువత రాష్ట్ర అధ్య క్షులుశ్రీరామ్‌చినబాబుకళ్యాణోత్సవానికి హాజరయ్యారు. ఇందులో భాగంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగాశ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ దేవత లందరిలోను వినాయ కుడు ఆది దేవు డని,తొలి పూజలు ఆయనకే నిర్వ హించడం ఆనవాయితీ అన్నారు.శ్రీవరసిద్ధి వినాయక స్వామి ఆలయ కమిటీ సభ్యులు వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించిందని, భక్తులకుఅన్నిసౌకర్యాలు కల్పించిందని కితాబునిచ్చారు.అనంతరం పెద్దఎత్తున భక్తులకు,ప్రజలకు అన్నప్రసాద వితరణ గావించారు.ఈ కార్యక్రమంలో ఆలయకమిటీగౌరవఅధ్యక్షులుసోమశేఖర్,సిద్దులయ్య, అధ్యక్షులు రామిశెట్టి శివయ్య, బండి పవన్ కుమార్,మహబూబ్ ఖాన్ భక్తులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా క్రిష్ణను సన్మానించిన కడప జిల్లా కళాకారులు



కలసపాడు : మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ దళిత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు పాటుపడుతున్న మహా నాయకుడు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణ మాదిగ ను ఆశయాలను ఆలోచన విధానాలు దళిత బహుజనుల అభ్యున్నతికై అహర్నిశలు కృషి చేస్తున్న మా అన్న కృష్ణ మాదిగ ను ఎమ్మార్పీఎస్ నాయకుడు ఓసూరి మార్కు,సీనియర్ కళాకారుడు చెక్కభజన,కులుకు భజన గురువు గుడిమే సుదర్శన్ లు విజయవాడలో మాదిగ జాతి ముద్దు బిడ్డ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మాన్యశ్రీ మందా క్రిష్ణ అన్న ను శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. అనంతరం మర్యాద పూర్వకంగా కలిసి నూతన వస్త్రాలు, బహుకరించడం జరిగిందీ. అనంతరం కడప జిల్లాలోని బద్వేలు నియోజక వర్గంలో దళితులు మాదిగ కులాల వారి భూసమస్యలతో అనేక విధాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటూన్నారని, విద్యా ఉద్యోగ భూ సమస్యలు పై ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడైన మందా కృష్ణ మాదిగ ను ,వివరించడం జరిగింది. పలు రకాల ఇబ్బందులను దృష్టికి తెచ్చామన్నారు.అనంతరం ఆయన కడప జిల్లాలోని సమస్యలపై చర్యలు తీసుకోవాలని కోరారు. బద్వేలు నియోజక వర్గంలోని మాదిగల సమస్యల గురించి ప్రభుత్వ అధికారులతో చర్చించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారని వారు తెలిపారు.

# నటుడు రాజుకు ఘన సన్మానం



కడప కల్చరల్, మేజర్ న్యూస్ : 'కళలకు రాజు' నటకళా తపస్వి ఏవీఎస్ రాజు కళా రంగానికి చేసిన సేవలను గుర్తించి ఇంటర్నేషనల్ గ్లోబల్ పీస్ యూనివర్సిటీ వారు2025 ఫిబ్రవరి 9వ తేదీన విశాఖపట్నంలో గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయడం అభినందనీయమని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షు లు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. రాజు గౌరవ డాక్టరేట్ తీసుకున్న సందర్భంగా వైయస్సార్ జిల్లా రచయితల సంఘం వారు సోమవారం కడప రాజీవ్ కల్చరల్ క్లబ్బులో ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ రాజు చిన్నప్పటినుండి కళలపై ఆసక్తి పెంచుకున్నారని, నటనలో కమ్మ సోదరుల వద్ద మెళు కువలు నేర్చుకొని వందలాది పౌరాణిక, చారిత్రక,సాంఘిక నాటకాల్లో నటించారని, మరెన్నో సాంఘిక నాటకాలకు దర్శకత్వం వహించా రని, తాను స్వయంగా సాంఘిక నాటికలు రాసి వాటిని ప్రదర్శించి ప్రేక్షకుల మెప్పు పొందారని చెప్పారు, రాజు ప్రతిభను గుర్తించి విశ్వవిద్యా లయం వారు డాక్టరేట్ ప్రదానం చేయడం ఎంతో ముదావాహమని అన్నారు. కవి డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి మాట్లాడుతూ ఏవీఎస్ రాజు ఒంటిమిట్ట రాములోరి చరిత్ర వంటి ఎన్నో లఘు చిత్రాలకు దర్శకత్వం వహించారని, కొన్ని సినిమాల్లో కూడా నటించి పేరు తెచ్చుకు న్నారని అన్నారు.. సత్కార గ్రహీత రాజు మాట్లాడుతూ కళాసేవే పరమావధిగా భావించి కళనే నమ్ముకున్న నన్ను ఒక విశ్వవి ద్యాలయం గుర్తించి గౌరవ డాక్టరేట్ ఇవ్వడం ఎంతో సంతోషాన్ని, ఆనందాన్ని ఇచ్చిందన్నారు. సత్కార కార్యక్రమంలో ఎం మురళి, డి గంగయ్య, బాల ఓబయ్య, శ్రీనివాసరాజు, ఎం వెంకట సుబ్బయ్య, బి కిరణ్ కుమార్, నరసింహారెడ్డి, ఓబులేసు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# వైవీయూ స్వచ్ఛ ఆంధ్ర నోడల్ ఆఫీసర్ గా డా. లలిత



కడప ఎడ్యుకేషన్. మేజర్న్యూస్ : యోగి వేమన విశ్వవిద్యాలయం సైకాలజీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె. లలిత ను స్వచ్ఛ ఆంధ్ర రాష్ట్ర నోడల్ ఆఫీసర్గా నియమించారు. డా.లలితకు నియామకపు పత్రాన్ని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె.కృష్ణారెడ్డి, కులసచివులు ఆచార్య పి.పద్మ అందజేశారు.ప్రతి నెల 3వ శనివారం వైవీయూ లో స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవం కార్యక్రమ అమలును పర్యవేక్షించడం, నివేదించడం వంటి బాధ్యతలను చూస్తారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన కార్యాచరణ మార్గదర్శకాలను అమలయ్యేలా పర్యవేక్షిస్తారు. ఈ కార్యక్రమంలో ఫిజిక్స్ శాఖ సహ ఆచార్యులు డా.వెంకట్రామ్ పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళా మెగా సక్సెస్

**రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డికి, మాధవి రెడ్డికి కృతజ్ఞతలు – కడప జిల్లా టీఎన్ఎస్ఎఫ్..**



కడప, మేజర్న్యూస్: కడప అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ ఉద్యోగ కల్పనే ధ్యేయంగా మెగా జాబ్ మేళా నిర్వహించి ఉద్యోగాలు కల్పించిన తెలుగుదేశం పార్టీ జిల్లా రథసారథి రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డికి, కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి రెడ్డికి కడప జిల్లా టిఎన్ఎస్ఎఫ్ కృతజ్ఞతలు తెలుపుతూ సోమవారం జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా తిరుమలేష్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సీడాప్ సహకారంతో ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు ఇంత స్థాయిలో స్పందన లభించడం ఆనందంగా ఉందన్నారు. యువత ఉద్యోగాల కోసం ఏ విధంగా ఎదురు చూస్తున్నారో జాబ్ మేళాలో స్పష్టంగా కనపడిందన్నారు. జగన్ రెడ్డి దుర్మార్గపు పరిపాలన వల్ల రాష్ట్ర యువత భవిష్యత్తుకు శాపంగా మారిందన్నారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయకు సంబంధించి 58 కంపెనీలు కడపలో నియామకాలు చేపట్టడం ఇదొక చరిత్ర అన్నారు. వేలాది మంది యువత మొహంలో చిరునవ్వులు చూసామన్నారు. జాబ్ మేళా జరిగే తీరును అనుక్షణం పర్యవేక్షించి వచ్చిన అభ్యర్థులకు, కంపెనీల హెచ్ఆర్లకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా సొంత నిధులతో మౌలిక వసతులు కల్పించి, మంచి భోజనాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్న రెడ్డప్పగారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం సహకారంతో రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డి నాయకత్వన ప్రతి ఏటా జాబ్ మేళా ఉద్యోగ నియామకాలు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అక్షయ్ కుమార్ రెడ్డి, వై.వి.యు అధ్యక్షులు భరత్ సింహా, జిల్లా నాయకులు అమృత్, శివానందరెడ్డి, ఆసిఫ్, గిరి తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన చిన్నారుల నాట్య ప్రదర్శనలు



పులివెందుల అర్బన్, మేజర్న్యూస్ : పులివెందుల పట్టణ పరిధిలోని శ్రీ రంగనాథ స్వామి కళ్యాణ మండపం వద్ద ఆదివారం రాత్రి ఏర్పాటుచేసిన చిన్నారుల నాట్య ప్రదర్శనలు అలరించాయి. శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీ రాజా కళా నిలయం డాన్స్ మాస్టర్ రాజా నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల అద్భుత నాట్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి. పాట పాటకు చప్పట్లు మారు మ్రోగాయి.మళ్ళీ మళ్ళీ చూడాలనిపించేలా చిన్నారులు నృత్య ప్రదర్శనలు చేశారు. శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ప్రతి సంవత్సరం అవకాశం ఇస్తున్న ఆలయ కమిటీ సభ్యులకు, అధికారులకు, పులివెందుల పౌర సమాజానికి శ్రీరాజా నిలయం డాన్స్ మాస్టర్ రాజా కృతజ్ఞతలు తెలియజేశారు.

# రైతులకు కొత్తగా భూ ఆధార్ నమోదు

అట్లూరు, మేజర్న్యూస్: సొంత భూమి కలిగి ఉన్న రైతులకు ప్రభుత్వం నుండి లభించే సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారునికి అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా భూ ఆధార్ ను రైతుకు కేటాయించేందుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని చేపట్టిందని అట్లూరు మండల వ్యవసాయ అధికారి జి రామక్రిష్ణయ్య తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్లూరు మండలంలో ఉండే రైతులు సొంత భూమిని కలిగి ఉన్న వారందరూ కూడా భూ ఆధార్ ను నమోదు చేసుకోవాలన్నారు రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి ఒక్క రైతుకు 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య జనరేట్ అవుతుందన్నారు భూ ఆధార్ లేకుంటే ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను రాయితీలను పొందలేరన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం, రాయితీపై యంత్ర పరికరా లు, పంటల భీమా రాయితీపై సూక్ష్మ పోషకాలు పెట్టుబడి సాయం సూక్ష్మ సేద్యం తదితర అన్ని పథకాలు కూడా రైతులకు వర్తించాలంటే రైతులు తప్పనిసరిగా మీ గ్రామాలలోని రైతు సేవా కేంద్రాలకు వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పేర్కొన్నారు సొంత భూమి కలిగినఉన్న రైతులు ఆధార్ కార్డు,పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కు అనుసంధానమైన మొబైల్ను వెంట తీసు కొని రైతు సేవా కేంద్రంలో ఉండే అగ్రికల్చర్ అసిస్టెంట్ను సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

# 19న బీసీ, కాపు రుణాలకు ఇంటర్వ్యూలు

**నగర కమిషనర్ పగడాల జగన్నాథం**



కమలాపురం, మేజర్న్యూస్ : కమలాపురం పట్టణ పరిధిలోని బీసీ కార్పొరేషన్ అందించనున్న రైతు రుణాల కు ఈ నెల 19వ తేదీ స్థానిక మునిసిపల్ కార్యాలయంలో మధ్యాహ్నం 3 గంటలకు ఇంటర్వ్యూలో నిర్వహిస్తున్నట్లు నగర కమిషనర్ పగడాల జగన్నాథం ఒక ప్రకటనలో తెలిపారు, దరఖాస్తుదారులు ఇంటర్వ్యూ దరఖాస్తు ధ్రువీకరణ పత్రాలను, కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు బ్యాంకు పాస్బుక్ రెండు సెట్లు తీసుకొని రావాలని తెలిపారు.

# పొలతల క్షేత్రానికి రోడ్డు నిర్మాణ పనులు



పెండ్లిమర్రి, మేజర్న్యూస్ : నీరుకోన జంక్షన్ నుండి పొలతల ఘాట్ రోడ్డు అంతట రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి.ఆ రూట్లో ఎటువంటి వాహనాలు వెళ్లడానికి అనుమతించడం లేదని పెండ్లిమర్రి ఎస్సై మధుసూదన్ రెడ్డి తెలిపారు. కేవలం ద్విచక్ర వాహనాలకు మాత్రమే అనుమతి ఉందని వాహన రాకపోకలకు అంతరాయం కలుగుతుందన్నారు. రేపు వెళ్లాలనుకున్న భక్తులు వాయిదా వేసుకోవాలని తెలిపారు.

# అంగన్వాడీలకు వేతనాలు పెంచి గ్రాడ్యుటి అమలు చేయాలి

## మినీ అంగన్వాడి సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మారుస్తూ జీవో విడుదల చేయాలని

## పులివెందుల ఆర్డిఓ,సిడిపిఓ కు సిఐటియు అంగన్వాడి నాయకురాలు వినతి





పులివెందుల, మేజర్‌న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న అంగన్వాడి సమస్యల సమ్మెలో భాగంగా సోమవారం పులివెందుల పట్టణంలో మినీ సెక్రెటరీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని గ్రాడ్యుటి అమలు చేయాలని మినీ అంగన్వాడి సెంటర్లను మెయిన్ సెంట్రల్ గా మారుస్తూ జీవో విడుదల చేయాలని పులివెందుల ఆర్డీవో చిన్నయ్యకు,సిడిపిఓ శ్రీలతకు పులివెందుల సిఐటియు అనుబంధం అంగన్వాడి నాయకురాలు ధర్నా నిర్వహించి అనంతరం వారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేదగర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు అంగన్వాడీవర్కర్లు,హెల్పర్లు, మినీవర్కర్లు, అనేక సేవలు అందిస్తున్నామని,అంగన్వాడీ సెంటర్ల నిర్వహణకు రకరకాల పెట్టుబడులు పెట్టి సెంటర్లు నిర్వహిస్తున్నామని,పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 2019 సంవత్సరం నుండి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదు.అంగన్వాడీలకి వేతనాల పెంపు తదితర సమస్యల పరిష్కారం కొరకు 42రోజుల పాటు చారిత్రాత్మక సమ్మె నిర్వహించాము అప్పుడు సమ్మె ముగింపు సందర్భంగా అంగన్వాడీలకు 2024 సంవత్సరం జూలైలో వేతనాలు పెంచుతాము సమ్మెను నిర్మించాలని తెలిపారు.ఇతర సమస్యలు పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. అయినా నేటి వరకు సమస్యలు పరిష్కారం చేయలేదని కావున ఈ క్రింది సమస్యలు పరిష్కారంచేయాలని కోరుతున్నామని అన్నారు. అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26000/-లు ఇవ్వాలని,గ్రాట్యూటీ అమలుచెయ్యాలని,రాష్ట్రంలో ఉన్న మొత్తం మినీ అంగన్వాడి సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్పు చేస్తూ వెంటనే జీవో ఇవ్వాలని,హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడ్లెన్స్ రూపొందించి అమలు చేయాలని,సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు అమలు చేయాలని, సాధికారత సర్వేలో ప్రభుత్వ ఉద్యోగులు అనే పదాన్ని తొలిగించాలని,సర్వీసులో ఉండి చనిపోయిన వారికి దహన సంస్కార ఖర్చులకు 20వేలు,వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, సమ్మెకాలంలో చనిపోయిన వారికి కూడా అమలుచేయాలని,పెండింగ్లో ఉన్న సెంటర్ అద్దెలు,టిఎ బిల్లులు వెంటనే ఇవ్వాలని,అన్నియాప్లు కలిపి ఒకేయాప్ మార్పుచేయాలని,పెండింగ్లో ఉన్న164సూపర్వైజర్ పోస్టులు వెంటనే భర్తీచేయాలని,మెనూచార్జీలు పెంచాలని,ఉచితంగా గ్యాస్ సరఫరా చేయాలని,వేతనంతో కూడిన మెడికల్ లీవ్ కనీసం 3నెలలు ఇవ్వాలని,ప్రీ స్కూల్ బలోపేతం చేయాలని,ప్రీ స్కూల్ పిల్లలకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలని,సంవవత్సరాల్లోపు పిల్లలందరూ అంగన్వాడీ సెంటర్లో ఉండాలని జీవో ఇవ్వాలని,ప్రీస్కూల్ పిల్లలకు సాయంత్రం స్నాక్స్ ఇప్పించేలా చూడాలని వారు అధికారులు కోరారు.ఆర్డిఓ,సిడిపిఓ స్పందిస్తూ మీ సమస్యలను జిల్లా అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అనుబంధం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ పులివెందుల యూనియన్ నాయకులు సలీమా, సుధా, స్వప్న,మమత,శ్రీలత,స్రవంతి,వెంగమ్మ,అపర్ణ,లావణ్య,సుజాత,భారతి, దుర్గ,కళ,మాధవి,రిబిక,శాంతి,పుష్పమని,రామంజనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పథకాలు పొందాలి అంటే నమోదు తప్పనిసరి

## వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి



ముద్దనూరు మేజర్‌న్యూస్: వ్యవసాయ శాఖ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే వ్యవసాయ శాఖ పథకాలు పొందాలంటే రైతు రిజిస్ట్రీలో నమోదు చేయించుకోవడం తప్పనిసరి అని ముద్దనూరు వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. ముద్దనూరు మండలంలోని కొత్తపల్లె, అలాగే కె తిమ్మాపురం రైతు సేవా కేంద్రాల్లో రైతు రిజిస్ట్రీ నమోదు ప్రక్రియను పరిశీలించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ సొంత పొలం కలిగిన ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య కొరకు ప్రతి రైతు నమోదు చేసుకోవాలి అన్నారు.ఇప్పటివరకు ముద్దనూరు మండలం వ్యాప్తంగా 1558 మంది రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య పొందడం జరిగిందన్నారు.రాబోయే రోజుల్లో కేంద్ర, రాష్ట ప్రభుత్వాలు వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే ప్రతి పథకం లబ్ది పొందాలి అంటే ఈ యూనిక్ ఐడి తప్పనిసరిగా ఉండాలి అన్నారు.ఈ కార్యక్రమంలో రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య గురించి పూర్తిగా అవగాహన కల్పించడం జరిగిందన్నారు.పియం కిసాన్ పథకం లబ్ది పొందే ప్రతి రైతు, రైతు రిజిస్ట్రీ లో నమోదు చేసుకోవాలన్నారు.గ్రామాల్లో రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి నమోదు చేయించుకోవాలని తెలపడం జరిగిందన్నారు. మండల వ్యాప్తంగా సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండి రిజిస్ట్రీలో నమోదు చేసే కార్యక్రమాన్ని చేస్తున్నట్లు తెలిపారు రభిలో పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు ఈ కేవైసి చేసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నట్లు తెలిపారు

# పులి అడుగుజాడలు పరిశీలించిన ఫారెస్ట్ అధికారులు



లింగాల, మేజర్‌న్యూస్ : లింగాల మండలం లింగాల గ్రామంలో ఆదివారం చిరుత పులి అడుగుజాడలు కనిపించినట్టు లింగాల గ్రామానికి చెందిన రైతు వాసు దేవా రెడ్డి పొలం లో చిరుత పులి అడుగు జాడలు కనిపించాయని తెలవడంతో ఫారెస్ట్ అధికారులు డిఆర్ఓ శ్రీనివాస్ మాట్లాడుతూ రైతు పొలం లోని అడుగు జాడలు పరిశీలించారు. ఆ అడుగులు కుక్క జాతి కీ సంబంధించిన అడుగులని ఫారెస్ట్ అధికారులు తేల్చి చెప్పారు. రైతులు పొలాల్లో కి వెళ్లెటపుడు జాగ్రత్తగా ఉండాలని ఫారెస్ట్ అధికారులు తెలిపారు. చిరుత పులి అడుగుజాడలు పై లింగాల గ్రామంలో ప్రజల కు ఫారెస్ట్ అధికారులు అవగాహన కల్పించారు. అలాగే మండల తాసిల్దార్ ఈశ్వరయ్యను ఫారెస్ట్ రేంజ్ అధికారులు కలసి లింగాల మండలంలో వివిధ గ్రామాలలో చిరుత సంచరిస్తున్నట్టు మాకు తెలపడం జరిగింది. ఆ చిరుత గురించి తాసిల్దార్ ఈశ్వరయ్యకు పాంప్లెంట్ ద్వారా రైతులను మరియు గ్రామస్తులను ఉండవలసిన జాగ్రత్తలు, గురించి వారికి తెలియజేశారు. అలాగే పులి నిజముగా తిరుగుతుంటే దాన్ని పట్టుకునేందుకు మేము అన్ని విధాల ప్రయత్నం చేస్తున్నాము నిజంగా పులి కనిపిస్తే దాన్ని బంధించేకి అన్ని విధాల చర్యలు తీసుకుంటాం అని తాసిల్దారు ఈశ్వరయ్యకు రేంజ్ అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ గంగాధర్ రెడ్డి, ఎఫ్ఈఓలు మహబూబ్ బాషా, గోపాలకృష్ణ, ఫైర్ వాచర్స్, రైతులు పాల్గొన్నారు

# వ్యక్తిగత శుభ్రత పాటించాలి

## డాక్టర్స్ రవిబాబు, సాయి చరిత రెడ్డి



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిలుమకూరు నందు టీవీ అధికారి డాక్టర్ రవిబాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మాట్లాడుతూ 10వ తేదీన స్కూల్ ఆప్షన్ పైన విద్యార్థులు ఆల్బెండజోల్ మాత్రలు తప్పక వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ సాయి చరిత విద్యార్థులకు రక్తహీనత లక్షణాలను వివరించారు. భోజనానికి ముందు చేతులు శుభ్రంగా కడుకోవాలని, కాళ్లకు చెప్పులు లేకుండా మట్టిలో తిరగరాదని, శరీర పరిశుభ్రత పాటించాలని, కూరలు వండుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడిటర్ నాగముణి రెడ్డి, సూపర్వైజర్ సుభద్ర, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఏఎన్ఎంలు,పాఠశాల ఉపాధ్యాయులు, ఆశ కార్యకర్తలు అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# యు.సి.ఐ.ఎల్ ఆద్వర్యంలో భూమయ్య గారి పల్లిలో స్వచ్ఛత పక్షోత్సవాలు



వేముల, మేజర్‌న్యూస్: వేముల మండలంలోని స్థానిక తుమ్మల పల్లి వద్ద ఉన్నటువంటి యు.సి.ఐ.ఎల్ కంపెనీ ఆద్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి స్వచ్ఛత పక్షోత్సవాలలో భాగంగా రెండవ రోజు వేముల మండలంలోని భూమయ్య గారి పల్లి, మబ్బుచింతలపల్లి గ్రామలలో సోమవారం మండల ప్రజా పరిషత్ పాఠశాల ప్రాంగణంలో అలాగే పాఠశాలలో చదువుతున్నటువంటి పిల్లలతో స్వచ్ఛత ప్రతిజ్ఞను ప్రాజెక్టుజనరల్ మేనేజర్ సుమన్ సర్కార్ చేయించారు. అనంతరం యు.సి.ఐ.ఎల్ జనరల్ మేనేజర్ సుమన్ సర్కార్ మాట్లాడుతూ పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను గురించి పిల్లలకు వివరించారు.ప్రతి ఒక్కరూ పరిశుభ్రతే ధ్యేయంగా ముందుకు సాగాలని భావితరాలకు పిలుపునిచ్చారు. అలాగే పాఠశాల మరమ్మత్తులు మరియు డిజిటల్ పరికరాలు అందించడం కోసం 7 లక్షల రూపాయలను సి.ఎస్.ఆర్ కింద కేటాయించామని వారు తెలిపారు. అనంతరం పూజను నిర్వహించి పాఠశాల మరమ్మత్తుల కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మరమ్మత్తులలో భాగంగా పాఠశాల ముందు బాగాన షెడ్డు, ఫ్లోరింగ్, పెయింటింగ్ , ఇతర పనులు చేయనున్నారు. అలాగే డిజిటల్ విద్యను ప్రోత్సహించేందుకు కంప్యూటర్, టెలివిజన్, ప్రింటర్ వంటి పరికరాలను అందించనున్నారు. ఉపాధ్యాయులు, పిల్లల కోసం కుర్చీలు, టేబుళ్లు, బీరువాలు అందించనున్నారు.తరువాత భూమయ్య గారి పల్లి పాఠశాల లో స్వచ్ఛత అవగాహనలో భాగంగా అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు ప్రజలతో కలిసి చీపుర్లు చేతపట్టి పాఠశాలను శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనరల్ మేనేజర్ సుమన్ సర్కార్, భూమయ్య గారి పల్లి సర్పంచ్ వెంకట కృష్ణ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో యు.సి.ఐ.ఎల్ అధికారులు డి.జి.ఎం మతివనన్, డి.జి.ఎం శ్రీకాంత్, సి.ఎస్.ఆర్ అధికారి నవీన్ కుమార్ రెడ్డి, చీఫ్ సూపర్ ఇంటెండెంట్ విజయ్ కుమార్, అంజాద్ అలీ, రవిశంకర్, తారక్, యస్వంత్, మబ్బుచింతలపల్లి వాసి లావనురు అంకి రెడ్డి, సి ఏస్ ఆర్ గంగిరెడ్డి మరియు ఇతర ఉపాధ్యాయులు, ప్రజలు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



కమలాపురం మేజర్‌న్యూస్: కడప తాడిపత్రి జాతీయ రహదారి గొల్లపల్లి వద్ద గుర్తులేని వాహనం ఢీకొనడంతో కంబాల సుబ్బయ్య 45 అనే వ్యక్తి మృతి చెందినట్లు ఎస్ఐ ప్రతాప్ రెడ్డి తెలిపారు ఆయన ఇచ్చిన సమాచారం మేరకు దేవుని కడపకు చెందిన కంబాలసుబ్బయ్య తాడిపత్రి ఇంజనీరింగ్ కాలేజీలో లెక్చరర్‌గా పని చేస్తున్నట్లు తెలిపారు సోమవారం తెల్లవారు జామున కడప నుంచి ఎర్రగుంట్ల వైపు ద్విచక్ర వాహనంలో వెళుతుండగా గొల్లపల్లి సమీపంలోకి రాగానే గుర్తు తెలియని వాహనం ఢీకొని రక్త గాయాలయ్యాయి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు మృతునికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు ఈ విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న కమలాపురం పోలీసులు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమితం కడప రిమ్స్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# వేంపల్లిలో వెలగని విద్యుత్ దీపాలు

### భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్



వేంపల్లి మేజర్‌న్యూస్: జిల్లాలోనే మేజర్ పంచాయితీ అయిన వేంపల్లి గ్రామ పంచాయితీ లో అధికారుల నిర్లక్ష్యం వలన ప్రధాన రోడ్లల్లో వీధి దీపాలు వెలగడం లేదని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్ అన్నారు. ఈ మేరకు స్థానిక బీజేపీ నేతలతో కలసి విద్యుత్ స్తంభాలను పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్లవెడల్పు కారణంగా వేంపల్లి లో రెండు నెలల క్రితం విద్యుత్ స్తంభాలను వెనక్కి మార్చినా ఇంతవరకు పంచాయతీ అధికారులు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయలేదని అన్నారు పలుమార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. ప్రజల వద్ద ముక్కుపిండి పన్నులు వసూలు చేయడం లో ఉన్న శ్రద్ధ మౌలిక వసుతల కల్పన ఎందుకు చేయ లేదని అన్నారు. 65వేల మంది జనాభా వున్న వేంపల్లి ప్రజలు ఇంకా ఎన్ని రోజులు చీకట్లో ఉండాలో అని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమిలో ఉన్నాం కదా అని అధికారులు ప్రజా సమస్యలపై అలక్షం వహిస్తే సహించేదిలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్ సునీల్, కటిక నాగరాజు, సురేష్ నాగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు దుస్తుల పంపిణీ




కాశినాయన, మేజర్‌న్యూస్: పోరుమామిళ్లలోని చిత్తా శౌరి రెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సహకారం కాశీనాయన మండలంలోని రెడ్డి కొట్టాల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న బాలబాలికలు 117 మందికి సంస్థ వ్యవస్థాపకులు చిత్తా తోమాస్ రెడ్డి, డాక్టర్. గీతా దంపతులు ఉచితంగా దుస్తులను పంపిణీ చేశారు. వీటిని సంస్థ ప్రతినిధి జి. శ్రీకాంత్ రెడ్డి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ విద్యార్థినులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో ఈ దుస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినిలు, విద్యార్థులు హాజరై సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉచిత కంటి అద్దాలు పంపిణి కార్యక్రమం



పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ : పెండ్లిమర్రి మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కస్తూర్బ ప్రభుత్వ బాలికల విద్యార్థులకు ఉచిత కంటి అద్దాల పంపిణి జిల్లా నోడల్ ఆఫీర్ రవి కుమార్ మరియు కేజీబీవీ ప్రిన్సిపాల్ సరస్వతి గారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగ విచ్చేసిన డిఎస్పీ వెంకటేశ్వర్లు, మండల ఎస్.ఐ. మధుసూదన్ రెడ్డి, వైద్యదికారి డాక్టర్ సమీరా భాను గారు కలసి కంటి అద్దాలను పంపిణి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డిఎస్పీ మాట్లాడుతూ పిల్లలు సెల్ ఫోన్ వాడకం గురించి అలాగే గుడ్ టాచ్ -బ్యాడ్ టాచ్ గురించి తెలియజేసారు అలాగే వైద్యాధికారి డాక్టర్ సమీరా భాను మాట్లాడుతూ దృష్టి లోపం తీసుకోవలసిన జాగ్రత్తలు, నివారణ కొరకు తీసుకొనే ఆహార పదార్ధాల గురించి వివరించారు ఈ కార్యక్రమం లో సూపర్వైసోర్ మోహన్ రెడ్డి, వైద్య సిబ్బంది కేజీబీవీ టీచర్స్ పాల్గొన్నారు.

# బిసి సబ్సిడీ రుణాలకు నేడు ఇంటర్వ్యూలు

అట్లూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం బిసి కార్పొరేషన్ ద్వారా బ్యాంకు అనుసంధానంతో అందించే సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకున్న బిసి,ఈబిసి, ఆర్యవైశ్య, రెడ్డి, కమ్మ, కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాలకు చెందిన వారందరికీ నేడు అట్లూరు మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని దరఖాస్తుదారులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని అట్లూరు మండల ఎంపీడీవో భాస్కర్ బాబు తెలిపారు.

# రైతులు తోటలకు కరెంటు పెట్టవద్దన్న విద్యుత్ ఏఈ రమేష్ బాబు



లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని విద్యుత్ ఏఈ రమేష్ బాబు మాట్లాడుతూ తోటలకు కరెంటు పెట్టవద్దు కరెంటు పెట్టడం వల్ల కూర అమ్మగారు గాని, వన్యప్రాణులు గాని, మనసులు గాని, ఎవరికైనా ప్రమాదమే, ఇది చట్టపరంగా నేరము చట్ట ప్రకారంగా శిక్షలకు అర్హులవుతారని ప్రతి రైతు తెలుసుకొని తోటలకు కరెంటు పెట్టవద్దని ఆయన రైతులకు వివరించారు. అలాగే ఈ మధ్య కాలంలో రామాపురం గ్రామంలో తోటలకు కరెంటు పెట్టి చిరుత పులి కరెంటు తగిలి చనిపోవడం అందరికీ తెలిసిన విషయమే ఆ కరెంటు పెట్టిన రైతు శిక్ష అనుభవిస్తున్నాడు కావున ఇలాంటి పొరపాటు ఏ రైతు చేయొద్దు శిక్షకు అర్హులు కావద్దని లింగాల, వెలిదండ్ల ఏఈ రమేష్ బాబు తెలిపారు.

# అభివృద్ధి పనులకు భూమి పూజ



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : మూడు కోట్ల నాలుగు లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు సోమవారం మున్సిపల్ చైర్మన్ హర్ష వర్ధన్ రెడ్డి, జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ భూపేష్ సుబ్బరామిరెడ్డి, డిఎంఎఫ్, ఎస్ ఎఫ్ సి, 15ఎఫ్.సి, కింద మంజూరైన రెండు చోట్ల వినాయక నగర్ (చేపల బజార్), ఏరువాక దేవాలయం వద్ద పైపులైన్ కి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషపాణి, మున్సిపల్ అధికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల అవకతవకలపై ఎమ్మార్వోకు ఫిర్యాదు



చాపాడు మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని రేషన్ డీలర్లు చేసేటటువంటి అవకతవకలపై సోమవారము చాపాడు మండల బిజెపి అధ్యక్షుడు లింగందిన్నె గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మండల రెవెన్యూ అధికారి రమా కుమారికి ఫిర్యాదు చేశారు. అనంతరం గోపాల్ రెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలోని డీలర్ల వద్ద కొలతలు ప్రామాణికంగా ఉండేటట్లు చూడాలని,రేట్లు ఎక్కువ తీసుకుంటున్నారని కొన్ని గ్రామాలలో డీలర్లు కేజీ నుండి రెండు కేజీల వరకు బియ్యం డబ్బా పెట్టి తూకం తక్కువ ఇస్తున్నారని తెలియజేయడం జరిగిందన్నారు.అలాగే రేషన్ పంచు ఎండియు వాహనాలు ఇంటింటికి వెళ్లడం లేదని వాటి పైన తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. విషయం పైన తహసిల్దారు సానుకూలంగా న్యాయం జరిగేటట్టు చూస్తానని చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి లో మడ సుబ్బరామిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు గురు మహేశ్వర్ రెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు బొగుల చంద్రశేఖర్ రెడ్డి,మండల కార్యదర్శి చింతకుంట వెంకటసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 19న సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలు

రాజుపాళెం,మేజర్ న్యూస్: చంద్రన్న స్వయం ఉపాధి పథకం కింద సబ్సిడీ రుణాలకు వివిధ కార్పొరేషన్లకు దరఖాస్తు చేసుకున్న వారికి ఈనెల 19న బుధవారం ఉదయం 10-30 గంటలకు మండల పరిషత్ సభ భవనంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వెంకటరమణారెడ్డి తెలిపారు 24-2025 ఏడాదికి గాను బిసి ఈబిసి కమ్మ రెడ్డి ఆర్యవైశ్య క్షత్రియ బ్రాహ్మణ కాపు డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ కింద సబ్సిడీ రుణాలకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న వారు రేషన్ ఆధార్ ఆదాయం కుల ధ్రువీకరణ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు సంబంధింత బ్యాంకు అధికారుల ఆధ్వర్యంలో ఈ ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు.

# స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు




కడప, మేజర్‌న్యూస్ : జన వికాస్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్.ఎం.డీ తాహిర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కడప నగరంలో పెద్ద ఎత్తున సామాజిక సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఖున్ కా రిష్టా ఆధ్వర్యంలో బృహదా బ్లడ్ బ్యాంక్ నందు ఉచిత రక్తదాన శిబిరం అలాగే అనాథ పిల్లల వసతిగృహంలో అన్ని ఆశ్రమాల్లో అల్పాహార కార్యక్రమం, నిరాశ్రయుల వసతిగృహంలో అన్నదాన కార్యక్ర మం, చాంద్ బీ ట్రస్ట్ అధినేత టిడిపి నగర ఉపాధ్యక్షుడు మన్సూర్ అలీఖాన్ ఆధ్వర్యంలో క్యాన్సర్ బాధితుడుకి అక్షరాల రూ. 20000లు ఇచ్చారు. అలా గే రిమ్స్ హాస్పిటల్ నందు మానసిక రోగులకు, క్యాన్సర్ బాధితులకు, టిబి వ్యాధిగ్రస్తులకు, కాన్పు మహిళలకు బ్రెడ్ పండ్ల పంపిణీ కార్యక్రమం,వస్త్ర ధారణ కార్యక్రమం అన్నదాన కార్యక్రమాలు,నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.రక్తదాన శిబిరానికి తదితరులు అతిథులు పాల్గొన్నారు.అలాగే ఇరువురు మాట్లాడుతూ చిన్నవయసులోనే పిన్న వయసులోనే ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మనోభావాలు పొందిన వ్యక్తి అని యువత తాహిర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని జన వికాస్ సేవా సమితి సంస్థ ను పెట్టి పేదవారికి ఎన్నో సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పి వి రమణ, టిడిపి నగర అధ్యక్షుడు లయన్ పి.మన్సూర్ అలీఖాన్ ,డాక్టర్ శ్రీనివాసులు,నూనె నాగేష్, జన వికాస్ ప్రతినిధులు సీఎస్ నాసిర్ అలీ, రాహుల్ ప్రకాష్,అబ్దుల్ వాజిద్, జె. కె యూత్ అధ్యక్షుడు ఖాదర్ బాషా,షేక్ మస్తాన్,నరసింహా, వెంకటేష్,ఖూన్ కా రిష్తా అధ్యక్షుడు తారిఖ్ అలీ,గౌస్,అమీన్, గౌస్ నగర్ టిడిపి ఇన్చార్జ్ ఖాదర్ బాషా, అబూబాకర్ సమీ పలు సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సరళ దేవిని పరామర్శించిన ఎమ్మెల్సీ సతీమణి



తొండూరు, మేజర్‌న్యూస్ : తొండూరు మండలం మల్లెల మాజీ సర్పంచ్ చింతకుంట నాగిరెడ్డి భార్య సరళ దేవి మోకాలు ఆపరేషన్ చేయించుకున్నందున మల్లెల గ్రామంలో వారి స్వగృహం నందు వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డి సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులతో ఉమాదేవి మాట్లాడుతూ ముందుగా వారి ఆరోగ్య విషయాలపై అడిగి తెలుసుకుంటూ వారికి ఏమైనా ప్రభుత్వం నుండి అవసరమైతే సహాయ సహకారాలు అందిస్తామని భరోసా కల్పిస్తూ, వారి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో సర్వాదేవి కుటుంబ సభ్యులు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జనం మెచ్చిన జనరంజికమైన బడ్జెట్







రాజంపేట, మేజర్‌న్యూస్ : రాజంపేట లోని తోట కళ్యాణ మండపంలో బిజెపి జాతి పార్టీ ఆదేశాల మేరకు కేంద్ర బడ్జెట్ పైన రాజంపేటలోని మేధావులు పుర ప్రముఖులతో బడ్జెట్ పై అవగాహన సదస్సు బిజెపి పార్లమెంటు జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలకు ఆమోదయోగమైన బడ్జెట్ అని ముఖ్యంగా ఈ బడ్జెట్లో పోలవరానికి వైజాగ్ స్టీల్ ప్లాంట్ కు రైల్వేల ఆధునికరణకు అధిక నిధులు కేటాయించడం జరిగిందని వారు అన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి మరో ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ ముఖ్యంగా కోటి 70 లక్షల మందికి ఉపయోగపడే విధంగా ఇన్కమ్ టాక్స్ 12 లక్షలకు ఎవరు ఊహించిన విధంగా పెంచడం వల్ల సామాన్య మధ్య తరగతి ఉద్యోగస్తుడికి టీచర్కు సాఫ్ట్వేర్ ఎంప్లాయ్ కి వ్యాపారస్తులకు ఎంతో ఉపయోగపడే అంశం అని ఒకపక్క ప్రభుత్వానికి ఆదాయం తగ్గుతున్న కూడా ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నటువంటి ఎవరు ఊహించిన విధంగా 12 లక్షల వరకు ఇన్కమ్ టాక్స్ కట్టకుండా పరిమితిని పెంచడం చాలా శుభ పరిణామాలని అలాగే రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా 3 లక్షల నుంచి 5 లక్షలకు పెంచడం నిరుద్యోగులకు ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ మహిళలకు రుణాలు పెంచడం నిరుద్యోగులకు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఉపాధి కల్పించడానికి అధిక నిధులు వెచ్చించడం చేసిందని చెప్పారు ఈ కార్యక్రమంలో రాజంపేట ప్రముఖ ఆడిటర్ ఎస్ఎస్ పంత్ అడ్వకేట్ లక్ష్మీనారాయణ ఉపాధ్యాయులు సరిత రాజంపేటలోని పుర ప్రముఖులు మేధావులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ లోన్లకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు



చాపాడు, మేజర్ న్యూస్ : మండల పరిధిలో బీసీ, కాపు, బలిజ, తెలగ, ఒంటరి, ఆర్థికంగా వెనుకబడిన వర్గం, రెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్లకు సంబంధించిన దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 19వ తేదీన బుధవారం మండల పరిషత్ కార్యాలయం నందు మండల పరిషత్ అభివృద్ధి అధికారి, స్థానిక బ్యాంకు మేనేజర్ల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని మండల అభివృద్ధి అధికారి తెలిపారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు 19వతేది ఇంటర్వ్యూకు హాజరు కావలసినదిగా కోరారు. ఇంటర్వ్యూకు వచ్చే అభ్యర్థులు ఆన్లైన్ అప్లికేషన్, కుల ఆదాయ ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డ్, ఆధార్ కార్డ్, బ్యాంక్ అకౌంట్ మరియు విద్యా అర్హత పత్రాలు ఒరిజినల్ తో పాటు రెండు జతల జిరాక్స్ పత్రాలు వెంట తీసుకొని ఇంటర్వ్యూకు హాజరుకావాలన్నారు. 19వ తేది బుధవారం ఉదయం 10గంటలకు చియ్యపాడు, వెదురురు, పల్లవోలు, మాడూరు పంచాయతీలకు, మధ్యాహ్నం రెండు గంటలకు చాపాడు, అల్లాడుపల్లి, బద్రిపల్లి, లక్ష్మీపేట, చిన్న గురువులూరు, పెద్ద గులువలూరు, ఎన్ఓబాయిపల్లె, కుచ్చుపాప, సోమాపురం, సిద్ధారెడ్డిపల్లె ల వారు ఇంటర్వ్యూకు హాజరు కావలసినదిగా కోరారు.

# ఆన్ లైన్ మోసాల పట్ల అవగాహన కలిగివుండాలి

## ఏపియం వెంకటేశ్వర్లు




చెన్నూరు, మేజర్‌న్యూస్ : డిజిటల్ లావాదేవీలు,ఆన్ లైన్ మోసాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగివుండాలని ఏపియం వెంకటేశ్వర్లు అన్నారు.సోమవారం మండలంలోని కొండపేట గ్రామంలో భారతీయ రిజర్వ్ బ్యాంక్ వారి సహకారంతో హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో పొదుపు సంఘాల మహిళలకు నిర్వహించిన అవగాహన సదస్సు ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన నేపథ్యంలో ఆర్థిక నేరాలు ఎక్కువ అవుతున్నాయని ఆందోళన వ్యక్తపరిచారు. సైబర్ నేరాలు జరిగిన తక్షణమే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు తక్షణ ఫిర్యాదు చేయాలని అలాగే స్థానిక సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాల్సి ఉంటుందన్నారు.కెనరా బ్యాంక్ ఎఫ్.యల్.సి సి. వీరప్రసాద్ మాట్లాడుతూ అపరిచిత ఫోన్ కాల్స్ పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని ఓటీపీ వంటి వ్యక్తిగత సమాచారం ఎవరికీ షేర్ చేయకూడదని డిజిటల్ అరెస్ట్,వాట్సాప్ లింకులు,చిన్న పిల్లలు గేమ్ లాడుట,ఇటువంటి అన్ని విషయాలపైన జాగ్రత్తగా ఉండి సైబర్ నేరాలు అరికట్టాలని సూచించారు. అనంతరం కెనరా బ్యాంక్ రిటైర్డ్ మేనేజర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆర్థిక నేరాల పట్ల సైబర్ క్రైమ్ పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగినప్పుడె వీటిని అరికట్టగలమని తెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారాలు ఫోన్ ద్వారా గాని వాట్సాప్ ద్వారా గాని తెలియచేయకూడదన్నారు.అటువంటిది ఏదైనా మీ దృష్టికి వచ్చినపుడు 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలియజేశారు. వెలుగు సి.సి.శంకర్ రెడ్డి మాట్లాడుతు డిజిటల్ లావాదేవీలు ఏటీఎంలు,ఏటీఎం పైన ఉన్నటువంటి నెంబర్లు,ఓటీపీ నెంబర్లు,పిన్ నెంబర్లు,ఫోన్ల ద్వారా ఇతరులకు తెలియజేయరాదు.అలాగే మన డబ్బు సైబర్ మోసాల ద్వారా పోయిన వెంటనే 48 గంటల లోపల ఫిర్యాదు చేస్తే తిరిగి వచ్చే అవకాశాలు ఉంటాయని తెలిపారు.హెడ్స్ సంస్థ అధ్యక్షుడు కృష్ణయ్య యాదవ్ మాట్లాడుతూ సైబర్ క్రైమ్స్ నివారణపై తమ సంస్థ ద్వారా అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా ఏర్పాటు చేస్తున్నామని ప్రతి ఒక్కరు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా కళాజాత బృందం కె.ఎస్ రూరల్ మీడియా ప్రతినిధులు చక్కగా కళాజాత ద్వారా మహిళా సంఘాలను ఉపాధి హామీ కూలీలను గ్రామ ప్రజలను సైబర్ క్రైమ్స్ పైన అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, మహిళా సంఘాలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# లింగాలలో బీసీ లోన్స్ అప్లై చేసిన వారికి ఇంటర్వ్యూలు



లింగాల మేజర్ న్యూస్:లింగాల మండలంలో బుధవారం బీసీ కార్పొరేషన్ సంబంధించి ఇంటర్వ్యూ కు అటెండ్ కావాల్సిన వాళ్ళందరూ వారి యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్స్ పాన్ నెంబరు,రేషన్ కార్డు, మరియు ఆధార్ నెంబరు, తో సహా అన్ని జిరాక్స్ కాపీలను తీసుకొని ఇంటర్వ్యూ కు హాజరు కావాల్సి ఉంటుంది . అని ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. లింగాల మండలంలో ని అన్ని గ్రామాల వారు బీసీ లోన్ కు అప్లై చేసిన ప్రతి ఒక్కరు తప్పక హాజరు కావాలని ఆయన అన్నారు.

# అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



కడప, మేజర్‌న్యూస్ : ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సభ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారి నే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, జడ్పి సీఈవో ఓబులమ్మ, డీఆర్డీఏ పిడి ఆనంద్ నాయక్, మెప్మా పిడి, ఎస్డీసి వెంకటపతి, శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రవేశాలకు దరఖాస్తు ప్రారంభం



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : బ్రహ్మంగారిమఠంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలుల గురుకుల విద్యాలయం నందు 2025-26 విద్యా సంవత్సరానికి 5వ తరగతి మరియు ఇంటర్ ఫస్టియర్ చేరుటకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ కే.హరి పాత్రికేయుల సమావేశంలో తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రహ్మంగారిమఠంలోని అంబేద్కర్ గురుకులం నందు ఐదో తరగతి ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలు పొందుటకు ఆసక్తిగా ఉన్న విద్యార్థులు దరఖాస్తును ఆన్లైన్ ద్వారా మార్చి ఆరవ తేదీ లోపు నమోదు చేసుకోవాలని వారు సూచించారు ఏప్రిల్ ఆరో తేదీ ఉదయం ఇదోవ తరగతికి మధ్యాహ్నం ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ప్రవేశ పరీక్ష ఉంటుందని వారు వివరించారు పూర్తి వివరాలకు 9440440468 నెంబర్ ను సంప్రదించగలరని వారు తెలిపారు.

## కన్నులపండుగలా శ్రీవరసిద్ధి వినాయకుని కళ్యాణం

– హాజరైన తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు





**మదనపల్లెటౌన్,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని నీరుగట్టు వారిపల్లి, రామిరెడ్డి లేఅవుట్ నందు వెలసిన శ్రీవరసిద్ధి వినాయక స్వామి ఆలయం 18వ వార్షి కోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి.ఇందులో భాగంగా సోమవారం స్వామివారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగలా జరిగింది. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు తెలుగు యువత రాష్ట్ర అధ్య క్షులుశ్రీరామ్‌చినబాబుకళ్యాణోత్సవానికి హాజరయ్యారు. ఇందులో భాగంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్ర సాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగాశ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ దేవత లందరిలోను వినాయ కుడు ఆది దేవు డని,తొలి పూజలు ఆయనకే నిర్వ హించడం ఆనవాయితీ అన్నారు.శ్రీవరసిద్ధి వినాయక స్వామి ఆలయ కమిటీ సభ్యులు వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించిందని, భక్తు లకుఅన్నిసౌకర్యాలు కల్పించిందని కితాబునిచ్చారు.అనంతరం పెద్దఎత్తున భక్తులకు,ప్రజలకు అన్నప్రసాద వితరణ గావించారు.ఈ కార్యక్రమంలో ఆలయకమిటీగౌరవఅధ్యక్షులుసోమశేఖర్,సిద్దులయ్య, అధ్యక్షులు రామిశెట్టి శివయ్య, బండి పవన్ కుమార్,మహబూబ్ ఖాన్ భక్తులు పాల్గొన్నారు.

## ఈనెల 19న బిసి రుణాల లబ్ధిదారుల ఇంటర్వ్యూ

ఎంపిడిఓ ఉపేందర్ రెడ్డి

**తంబళ్లపల్లె ఫిబ్రవరి 17 మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలోని బిసి, ఈ బీసీ, కాపు, కమ్మ, రెడ్డి, ఆర్యవైశ్య అభ్యర్థులు ప్రభుత్వ సబ్సిడీ రుణం కోసం దరఖాస్తు చేసుకున్నారని వారికి ఈనెల 19న ఎంపీడీవో కార్యాలయంలోఇంటర్వ్యూలుజరుగుతాయనిఎంపీడీవో ఉపేందర్రెడ్డి తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రుణాలకు గాను ఆన్లైన్ ద్వారా 235 మంది పలు రకాల వ్యాపారాలకు, ఉపాధి కోసం,దరఖాస్తు చేసుకున్నారనిఅందులో175మందిమాన్యువల్‌అప్లికేషన్లుకార్యాలయంలో ఇచ్చినట్లుచెప్పారు.ఈఇంటర్వ్యూలకుజిల్లాస్థాయిఅధికారితో పాటు ఎంపీ డీవో, ఇండియన్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్, సప్తగిరి బ్యాంక్, గ్రామీణ బ్యాంక్ లమేనేజర్లుహాజరుఅవుతారనిదరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈనెల 19వ తేదీనకచ్చితంగాఇంటర్వ్యూలుహాజరుకావాలనిఓప్రకటనలో తెలిపారు.

## రేపు మండలం సర్వసభ్య సమావేశం

**రామాపురం మేజర్‌న్యూస్:** 19వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు మండల అధ్యక్షురాలు విజయలక్ష్మి అధ్యక్షతన స్థానిక మండల ప్రజా పరిషత్ సభ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జాషువా తెలిపారు ఈ సమావేశంలో రాబోవు వేసవిలో గ్రామాలలో తాగునీటి సమస్య ఉపాధి పనులు పారుశుద్యం పంచాయతీ రాజ్ ఆరోగ్యం విద్య విద్యుత్ హౌసింగ్ వ్యవసాయం అనుబంధ శాఖలో ఉద్యానవన శాఖ పశుసంవర్ధక శాఖ సిరికల్చర్ మాతా శిశు సంక్షేమ శాఖ మైనర్ ఇరిగేషన్ రోడ్డు రవాణా శాఖ తదితర శాఖల పై సమీక్ష సమావేశంలో చర్చించడం జరుగుతుందన్నారు ఆయా శాఖల మండల స్థాయి అధికారులు పూర్తి నివేదికలతో సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు సర్పంచులు ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు.

## ఈ నెల 19న భారీ బైక్ ర్యాలీ

**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండలంలో భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి మస్తానయ్య ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 19వ తేదీ బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు నాగిరెడ్డిపల్లి లోగల మారమ్మ ఆలయం నుండి బస్టాండ్ కూడలి వరకు ఈ బైక్ ర్యాలీ ఉంటుందన్నారు. అనంతరం ఆర్ అండ్‌బిబంగ్లాదగ్గరబైక్ ర్యాలీలో పాల్గొన్న వారికి అల్పాహారం అందివ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువకులు, ప్రజలు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

# శ్రీకృష్ణదేవరాయల పాలన దేశచరిత్రలో ఓ స్వర్ణయుగం

– రాయల్ యూత్ సొసైటీ అధ్యక్షుడు రేగడి ప్రసాద్ కుమార్ కితాబు



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** శ్రీకృష్ణదేవరాయల పాలన దేశచరిత్రలో సువర్ణ అధ్యాయమని రాయల్ యూత్ సొసైటీ అధ్యక్షులు రేగడి ప్రసాద్ కుమార్ కితాబునిచ్చారు. శ్రీకృష్ణదేవ రాయల జయంతిని పురస్కరించుకొని బైపాస్ రోడ్డు వద్ద గల ఆయన విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా రేగడి ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ పరిపాలనా విధానాలతో కర్ణాటక,ఆంధ్ర ప్రాంతాల అభివృద్ధికి బీజం వేసిన దార్శనికుడు శ్రీకృష్ణదేవరా యులు అని కొనియాడారు.ఆయన పాలన గతించి వందల ఏళ్లు గడుస్తున్నా ఆయన చేసిన అభివృద్ధి, పరిపాలనలో ప్రవేశపెట్టిన విధానాలు నేటికీ కొనసాగుతుండడం విశేషమన్నారు.ఈ క్రమంలో ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడుఎన్నికల సమయ ంలో బలిజలకు ఇచ్చిన మాట ప్రకారం పట్టణంలో కాపు సంక్షేమ భవనం ఏర్పాటు చేయాలని గుర్తుచేశారు.అలాగే కాపు కార్పొరేషన్ ద్వారా తెల్ల రేషన్ కార్డ్ కలిగిన విద్యార్థులకు స్కాలర్షిప్స్ ఇవ్వాలని కోరారు.అదేవిధంగా త్వరలో ఏర్పాటు కాబోయే మదనపల్లి జిల్లాకు శ్రీకృష్ణదేవ రాయల పేరు పెట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సుంకరరామచంద్ర,పసుపులేటివరప్రసాద్ ,రెడ్డిశ్రీని వాసులు, రాజా,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిల్డింగ్ వర్కర్స్ అసోషియేషన్ భవనానికి స్థలం కేటాయించండి

– సబ్ కలెక్టరుకు అసోసియేషన్ నాయకుల వినతి



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లి బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ కార్యా లయ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని ప్రజా ఫిర్యాదుల వేదిక నందు మదనపల్లి సబ్ కలెక్టరుకు భవన నిర్మాణ కార్మికులు వినతిపత్రం అందజేశారు.ఈ నేపథ్యంలో సోమవారం అసోసి యేషన్ అధ్యక్షులు జంగాల శ్రీనివాసులు, కార్య దర్శులు రెడ్డి సాహెబ్,మోదీన్ బాషాలు మాట్లా డుతూ మదనపల్లిలో భవన నిర్మాణ కార్మికులు సుమారు 25 వేల మంది రోజు వారి కూలీలుగా జీవనం సాగిస్తున్నారన్నారు.1996 సంవత్సరంలో మదనపల్లి బిల్డింగ్ వర్కర్స్ అసోషియేషన్ ప్రారం భించామని అప్పటి నుండి నేటి వరకు అసోసి యేషన్ కార్యాలయాన్ని రూము బాడుగకు తీసుకొని నడుపుకొంటున్నామన్నారు.తమ ఆఫీసుకు సొంత భవనం లేదని, ఎమ్మెల్యేలను, ప్రముఖ నాయకులను కలసి ఆఫిసు ఏర్పాటు చేసు కోవడానికి స్థలము కావాలని కోరడం జరిగిందని గుర్తుచేశారు.కానీ ఇప్పటి వరకు ఎవరు స్పందించి న్యాయం చేయలేదన్నారు.కావున కార్మికులపై దయవుంచి భవన నిర్మాణ కార్మికుల ఆఫీసును నిర్మించు కోవ డానికి స్థలము ఇప్పించవలసిందిగా కోరుచున్నా మన్నారు.ఈకార్యక్రమంలోఅసోసియేషన్ అధ్యక్షులు జంగాల శ్రీనివాసులు,సెక్రటరీలు మోదీన్ బాషా మరియు రెడ్డి సాహెబ్,ఉపాధ్యక్షులు రామాంజులు సభ్యులు ఏ.శ్రీనివాసులు,పంచి రమణ, పి.నాగేంద్ర, అమరనాథ్,జంగాల నారాయణలు పాల్గొన్నారు.

# ఫ్లై ఓవర్ రోడ్డు పనులు తొందరగా పూర్తి చేయకున్నా పర్వాలేదు

– కనీసం అండర్ పాస్ రోడ్డు లైన పూర్తి చేయండి – అఖిలపక్ష నాయకులు డిమాండ్



**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు ఫ్లైఓవర్ రోడ్డు పనులు త్వరగా పూర్తిచేసి వచ్చే దుమ్ము ధూళి నుండి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని అనేకసార్లు ప్రభుత్వ అధికారులకు విన్నవించుకున్న ఏమి ప్రయోజనం లేకపోవడంతో ఈరోజు స్థానిక అంబేద్కర్ కూడలిలో అఖిలపక్షం ఆధ్వర్యంలో ఫ్లై ఓవర్ రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయకున్నా పర్వాలేదు కనీసం అండర్ పాస్ రోడ్డు లైన్ లు పూర్తిచేసి ప్రజల ఆరోగ్యాన్ని, వాహనదారులు ఇబ్బందులను, వ్యాపారస్తులను ఆ వచ్చే దుమ్ము ధూళినీ అరికట్టి వారిని కాపాడాలని సిపిఐ సిపిఎం, కాంగ్రెస్, షాప్ యజమానులు కలిసి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పీలేరు నియోజకవర్గ టి ఎల్ వెంకటేష్ సిపిఎం నాయకులు ధనవాసి వెంకటరామయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు దుబ్బా శ్రీకాంత్ బాబు మాట్లాడుతూ గడిచిన మూడు సంవత్సరాల నుండి ఫ్లై ఓవర్ రోడ్డు పనులు పూర్తి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తుండడంతో వాహనదారులు , ప్రయాణికులు షాపు యజమానులు, వ్యాపారాలు జరగక బాడుగులు, వేలకు వేలు కట్టలేక ఇబ్బందులు పడడమే గాక ఆ వచ్చే దుమ్ము, ధూళి పీల్చుకొని, ఆస్మాలాంటి, శ్వాస కోశ వ్యాధులు, బారిన పడి ఇబ్బంది పడుతున్నారని అనేకసార్లు విన్నవిచ్చుకున్న వారి వ్యవహార శైలి దున్నపోతు మీద వర్షం పడుతుంది అన్న చందంగా ఉం డటంతో ఈ విధంగా నిరసన తెలియజేయడం జరిగిందని వారు అన్నారు.అండర్ పాస్ రోడ్లు కనీసం రెండు ఇంచిల తార్ తో అన్న వేసి ప్రజల ఆరోగ్యాన్నికాపాడాలనివారుకోరారు ఈ కార్యక్రమం లో షాపు యజమానులు ప్రజలు పాల్గొన్నారు.

# మిట్స్ ఆశ్వ-2025లో భాగంగా క్రీడాపోటీలు ప్రారంభం

– ముఖ్య అతిథిగా హాజరైన షేక్ మొహమ్మద్ యూసుఫ్ బాషా





**కురబలకోట,మేజర్ న్యూస్ :** మండలంలోని అంగళ్లు వద్దగల గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల)లో ఆశ్వ 2025 జాతీయ స్థాయిలో టెక్నో – కల్చరల్ స్పోర్ట్స్ ఫెస్ట్ లో భాగంగా క్రీడా పోటీలను కళాశాల నందు సోమవారం ఘనంగా ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షేక్ మొహమ్మద్ యూసుఫ్ బాషా,ఇండియన్ షూటింగ్ బాల్ ప్లేయర్ విచ్చేశారు.ముందుగా ఆర్ ఆర్ ఆర్ ఎడ్యుకేషనల్ అకాడమీ ప్రెసిడెంట్ నాదెళ్ల ద్వారకానాథ్,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథమ్,వైస్ ప్రిన్సిపాల్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ కమాల్ బాషా జ్యోతి ప్రజ్వలన చేసి ఆటల పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొహమ్మద్ యూసుఫ్ భాషా మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని,దేశ నిర్మాణంలో క్రీడల ప్రాముఖ్యత గురుంచి తెలియజేశారు.ప్రతి ఒక్కరికి స్పోర్ట్స్ ఫిసికల్ మరియు మానసిక ఒత్తిడి అధిగమిం చడానికి ఉపయోగపడుతుందన్నారు.క్రీడల వల్ల విద్యార్థుల కు జీవితాలలో ప్రాధాన పాత్ర పోషిస్తాయని,క్రీడల వల్ల ఎన్నో లాభాలున్నాయి. నిజానికి,పిల్లలకి ప్లేగ్రౌండ్ కు అలవాటు చేయడం ఎంతో మంచిదన్నారు.ఆరోగ్యకరంగా మనము ఎదగాలని మానసి కంగా,శారీరకంగా ఆరోగ్యంగా ఎదిగేందుకు స్పోర్ట్స్ ఉపయోగపడతాయన్నారు.ప్రతి విద్యార్థికి చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని,దేశ నిర్మాణంలో క్రీడల ప్రాముఖ్యత మరియు వివిధ క్రీడలు ఆటలలో చురుకుగా పాల్గొనేలా యువతను ప్రోత్సహిస్తా యన్నారు. ఆర్ఆర్ఆర్ ఎడ్యుకేషనల్ అకాడమీ ప్రెసిడెంట్ నాదెళ్ల ద్వారకానాథ్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా క్రికెట్,వాలీబాల్ ,కబ్బడి ఇతరపోటీలనుఈ రోజు నుంచి ప్రారంభిస్తున్నట్లు ఆయన అన్నారు. ఎంతోమంది విద్యార్థులు వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడకు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కో–కన్వీనర్ వై ప్రదీప్ కుమార్,ప్రీతీ,శాయాజ్ అహమ్మద్,ఫీజికల్‌డైరెక్టర్ డాక్టర్ దామోదరన్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంపీ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన వైఎస్ఆర్సిపి జిల్లా యాక్టివేట్ సెక్రటరీ చిత్తా, రాజశేఖర్ రెడ్డి



కలసపాడు మేజర్ న్యూస్ : కడప జిల్లా వైఎస్ఆర్సిపి ఎం.పీ. వైయస్ అవినాష్ రెడ్డి , మరియు ఎమ్మెల్సీ డి.సి. గోవింద్ రెడ్డి రాకతో కలసపాడు మండల వైయస్సార్సీపి శ్రేణులలో అత్యున్నత ఉత్సాహం పెరిగిందని వైయస్ఆర్సీపీ జిల్లా యాక్టివేట్ సెక్రటరీ చిత్తా, రాజశేఖర్ రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని తెల్లపాడు గ్రామపంచాయతీలో మాజీ సర్పంచ్, కడప రమణారెడ్డి నూతన గృహ ప్రారంభోత్సవ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వైసీపీ పాలనలో ప్రజలంతా ఆనందంగా సంతోషంగా ఉన్నారని, ప్రస్తుత పరిపాలనలో ప్రజా నాయకులు ఎక్కడా కనిపించలేదని "ఎవరికి వారే యమునా తీరే" అని ప్రజలు ఆందోళనకు, తీవ్ర బాధలకు గురవుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలోని సామాన్య ప్రజలు ఎవరి దగ్గరికి వెళ్లి వారి సమస్యలను పరిష్కరించుకోవాలనో అర్థం కాని స్థితిలో ఉన్నారని తెలిపారు. అయితే బడుగు బలహీన వర్గాల వారి కోసం నిరంతరం వైయస్ఆర్సీపీ పార్టీ అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు. కలసపాడు ప్రజల దాహార్తిని తీర్చేందుకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా తెల్లపాడు గ్రామానికి నీటిని మళ్లించిన ఘనత, వైఎస్ఆర్సిపి పార్టీ ఎంపీ అవినాష్ రెడ్డి తెలిపారు. అలాగే ఎంపీ గ్రాంట్ నుండి, అనేక మినరల్ వాటర్ ప్లాంట్ లు కూడా తెప్పించి ప్రారంభోత్సవం చేశారని అన్నారు. వైఎస్సార్ సీపీ పరిపాలనలో కుల, మత, వర్ణ వర్గ విచక్షణ భేదం లేకుండా పేదలందరికీ సమన్యాయం జరిగిందని అన్నారు. ఏది ఏమైనప్పటికీ తిరిగి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి గా కచ్చితంగా చూస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకుడు సుధా రామకృష్ణారెడ్డి, మండల కన్వీనర్ అంకన్న గారి గురు రెడ్డి మాజీ జెడ్పీటిసి సుదర్శనం వైసిపి సర్పంచులు వైసిపి ఎంపిటిసిలు నాయకులు తప్పట నాగయ్య రాంబాబు పులి వీరారెడ్డి జయన్న వైసీపీ మండల యువ నాయకులు నారాయణ మండల వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అంగన్వాడీలకు వేతనాలు పెంచి గ్రాటిట్యూ అమలు చేయాలి :సిఐటియు



జమ్మలమడుగు మేజర్‌న్యూస్:రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీస్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలకు వేతనాలు పెంచి గ్రాట్యూటీ అమలు చేయాలని సిఐటియు అనుబంధం అంగన్వాడి వర్కర్స్ యూనియన్ అధ్యక్ష , కార్యదర్శులు వి. భాగ్యమ్మ , కే.లక్ష్మీదేవి , సీఐటీయూ పట్టణ కార్యదర్శి విజయ్ ఆధ్వర్యంలో స్థానిక పట్టణంలోని ఐ సి డి ఎస్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి సీఐటీయూ పట్టణ కార్యదర్శి విజయ్, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ కార్యదర్శి వి.భాగ్యమ్మ లు మాట్లాడుతూ.... కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని రాష్ట్రంలో నెలకొన్న అంగన్వాడి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు కాబోతున్న ఇంతవరకు అంగన్వాడి వర్కర్స్ సమస్యలను పరిష్కరించడంలో లోపం ఉందని తెలియజేశారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా అన్ని అన్ని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీస్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. అంగన్వాడి వర్కర్స్ కి వేతనాలు పెంచి కనీస వేతనం 26,000 ఇవ్వాలని గ్రాట్యూటీ అమలు చేయాలని, 3-6సంవత్సరాల పిల్లలకు ఈ కేవైసీ రద్దు చేయాలని పెండింగ్లో ఉన్నటువంటి టి.ఎ , డి.ఎలు అమలు చేయాలని ఏర్పాటుకు హెల్పర్ లకు ప్రమోషన్ ఇవ్వాలని అంగన్వాడి సెంటర్ల వద్ద కే రేషన్ సప్లై చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ప్రకారం సమాన పనికి సమానవేతన అమలు చేయాలని డిమాండ్ చేశారు అంగన్వాడి కార్యకర్తల డిమాండ్స్ నెరవేర్చకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు ఉపాధ్యక్షులు ఏ వినయ్ కుమార్ సిఐటియు నాయకులు శేఖర్ ,నాగన్న, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు జ్యోతి అలేఖ్య హైమావతి ,ముంతాజ్,అపర్ణ,హసీనా,శ్రీదేవి, రమా,లక్ష్మి కళ, మరియు అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు అందరూ పాల్గొన్నారు.

# భారతీయ వలసదారుల చేతులకు సంకెళ్లా! సిగ్గు సిగ్గు..

**ప్రధాన మంత్రి, విదేశాంగ మంత్రి రాజీనామా చేయాలి**

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**



వేంపల్లి, మేజర్‌న్యూస్: భారతీయ వలస దారుల పట్ల అమెరికా ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి అమానుషం, అమానవీయం, ఆక్షేపణీయం. అమెరికాలో ఉంటున్న భారత వలసదారులు ఉగ్రవాదులు కాదు. బ్రతుకు దెరువు కోసమని ఏజెంట్ల మోసాలకు బలియై అమెరికాలో ఉంటున్న విధి వంచితులు. వీరిని మానవీయ కోణంలో భారత్ కు పంపించాలి.అలా కాకుండా ఈ నెల 5 వ తేదీన 104 మందిని చేతులకు సంకెళ్లు వేసి,కాళ్ళకు గొలుసులు కట్టి అమెరికా సైనిక రవాణా విమానంలో పశువుల కంటే హీనంగా అమృతసర్ విమానాశ్రయంకు తరలించడం గర్హనీయం.ఈ విషయమై మోడీ ప్రభుత్వం కనీస నిరసన కూడా తెలపలేదు. ఇకమీదట పంపేవారినైనా మానవీయ కోణంలో పంపమని అమెరికా ప్రభుత్వం కు విజ్ఞప్తి చేశామని విదేశాంగ మంత్రి చెప్పారు. ఈ నెల 12,13 తేదీలలో ప్రధాని మోడీ అమెరికాలో పర్యటించారు.అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తో భేటీ అయ్యారు.అప్పుడు కూడా దేశం తరపున నిరసన తెలియచేయలేదు.ఇక మీదట పంపేవారి నైనా మానవీయ కోణంలో పంపమని అడగ లేదు. 14 వ తేదీన మోడీ అమెరికా నుండి భారత్ కు తిరిగి వచ్చారు. అమెరికా ప్రభుత్వం 15 వ తేదీన 116 మందిని,16 వ తేదీన 112 మందిని మళ్ళీ చేతులకు సంకెళ్ళు, కాళ్ళకు గొలుసులు కట్టి సైనిక రవాణా విమానం లో పశువుల కంటే హీనంగా రవాణా చేసింది. ఈ చర్య భారత దేశానికి తీరని అప్రతిష్ట. మనకంటే చిన్న దేశాలైన కొలంబియా,మెక్సికో, బ్రెజిల్,గ్వాటిమాల దేశాలు అమెరికాకు తమ నిరసన తెలియజేశాయి. మెక్సికో ప్రభుత్వం తమ విమానాలు పంపి తమ వారిని గౌరవ ప్రదంగా తీసుకువచ్చింది.మోడీ ప్రభుత్వం కనీసం ఆ పని కూడా చేయలేదు. నరేంద్ర మోడీకి ప్రధాని పదవిలో, జైశంకర్ కు విదేశాంగ మంత్రి పదవిలో వుండే నైతిక అర్హత లేదు. వెంటనే వారు తమ పదవులకు రాజీనామా చేయాలి. ఆదిత్య నాథ్,అశ్వినీ వైష్ణవ రాజీనామా చేయాలి ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వ అసమర్థత,నిర్లక్ష్యం కారణంగా జనవరి 29 న జరిగిన తొక్కిసలాటలో ప్రయాగ్ రాజ్ కుంభమేళా వద్ద 31మంది చనిపోయారు. అనేక మంది గాయపడ్డారు. అలాగే రైల్వే శాఖ నిర్లక్ష్యం కారణంగా ఫిబ్రవరి 15 న న్యూ డిల్లీ రైల్వే స్టేషన్ లో తొక్కిసలాటలో 18 మంది చనిపోయారు,అనేక మంది గాయపడ్డారు. ఇందుకు గాను ఉత్తర ప్రదేశ్ ముఖ్య మంత్రి ఆదిత్య నాథ్ దాస్,కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ రాజీనామా చేయాలి.

## పులివెందులలో పులుల సంచారం

గత కొంత కాలంగా పులివెందుల ప్రాంతంలో పులులు సంచరిస్తున్నాయి. ప్రజలు కంటిమీద కునుకు లేకుండా వున్నారు.పొలాలకు పోవాలంటే భయపడి పోతున్నారు.వీటిని పట్టుకొని జంతు ప్రదర్శనశాల కు తరలించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. రాయల సీమ,ప్రకాశం ,తదితర జిల్లాల్లో రబీ సీజన్ లో ప్రధాన పంట బుడ్డ శనిగ.ఈ సంవత్సరం ప్రకృతి వైపరీత్యాల వల్ల దిగుబడి గణనీయంగా తగ్గింది. గోరుచుట్టు మీద రోకటి పోటులా గిట్టుబాటు ధర లేదు.ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలని, క్వింటాలుకు రూ 10 వేల చొప్పున కొనాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది.గత కొంత కాలంగా ప్రభుత్వ ఆసుపత్రులలో మందుల కొరత తీవ్రంగా ఉంది. ప్రాణాపాయ జబ్బులకు సంబంధించిన మందులు కూడా లభ్యం కావడం లేదు. ప్రైవేటుగా ఖరీదైన మందులు కొనలేక పేదలు,మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.ఈ సమస్యపై ప్రభుత్వం వెంటనే దృష్టి సారించాలి.

## జర్నలిస్టుపై దాడి చేసిన టిడిపి నేతలను అరెస్ట్ చేయాలి



వేంపల్లె మేజర్ న్యూస్: విధి నిర్వహణలో వార్తల కోసం వెళ్లిన పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన ప్రజాశక్తి విలేకరి రామారావుపై దాడి చేసిన టిడిపి నేత వేణుగోపాల్ నాయుడిని పోలీసులు అరెస్టు చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో జర్నలిస్టులపై దాడులు ఎక్కువ అయినట్లు చెప్పారు. జర్నలిస్టుపై దాడి చేసిన టిడిపి నేత వేణుగోపాల్ నాయుడిని సిఎం చంద్రబాబు నాయుడు పార్టీ నుండి సస్పెండ్ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. దాడులు చేసి ప్రభుత్వానికి, పార్టీకి చెడ్డపేరు తెచ్చే ఇలాంటి నాయకులను పార్టీలో ఉంచుకోవడం దారుణమని అన్నారు. విధి నిర్వహణలో రోడ్డు పనుల దగ్గరికి వెళ్లిన విలేఖరిని దుర్భాషలాడి చేయి చేసుకోవడం మంచి పద్ధతి కాదన్నారు. అసాంఘిక, అనాగరిక శక్తులను అదుపులోకి తీసుకుని పత్రికా స్వేచ్ఛను కాపాడాల్సిన బాధ్యత సిఎం పై ఉందన్నారు. జర్నలిస్టులపై దాడులు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిస్టుల భద్రతపై కూడ ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరారు.

# దళితుల భూ సమస్యలను పరిష్కరించండి

**అంబేద్కర్ సేన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్యాల ప్రసాద్ రావు**



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్: పోరుమామిళ్ల మండలం బొప్పాపురం సర్వే నంబర్ల237/2,238/2,252/2 లో పెట్టు రామయ్య, పెట్టు చెన్నమ్మ, తొగురు ప్రేమమ్మ అను వీరికి గతంలో డి ఫారములు పట్టాలు మంజూరు చేయడం జరిగిందని, సర్వేనెంబర్ 19/3. షేక్ రజియా హసీనా విస్తీర్ణం 80 సెంట్లు ఆక్రమించుకున్నారని ప్రజా సమస్యల పరిష్కార వేదిక జిల్లా కలెక్టర్ వారికి ఫిర్యాదు చేయడం జరిగిందని అంబేద్కర్ సేన రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రటరీ ముత్యాల ప్రసాద్ రావు పేర్కొన్నారు. చెన్నారెడ్డిపేట గ్రామానికి చెందిన సిద్దు గురువిరెడ్డి. తిరుపాలెడ్డి. వెంకటనారాయణమ్మ. సిద్దు గురు మోహన్ రెడ్డి వీరి పేర్లపై ఆన్లైన్ లో నమోదు చేసుకొని భూములను స్వాధీన పరచుకున్నారని, వీటి పైన సమగ్ర విచారణ జరిపి దళితులకు చెందిన భూములను వారికి తిరిగి ఇచ్చే విధంగా న్యాయం చేయాలని ఆయన అధికారులను కోరారు. ఇవే కాకుండా చెన్నారెడ్డిపేట. బొప్పాపురం. పేరమ్మ గారి పల్లెలో దాదాపు 80 ఎకరాల పేద దళితులకు చెందిన భూమి మొత్తం ఆక్రమించి స్వాధీన పరచుకున్నారని, వీటి పైన న్యాయం చేయమని ఎన్నోసార్లు అధికారులు చుట్టూ తిరిగిన మాకు ఇంతవరకు న్యాయం జరగలేదని వారు అధికారుల ముందు మొరపెట్టుకున్నారని ముత్యాల ప్రసాదరావు తెలిపారు. వీటన్నింటి పైన బద్వేల్ ఆర్డీవో తో విచారణ జరిపించి న్యాయం చేస్తామని అధికారులు హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# ఇంద్రనగర్‌లో నూతన విగ్రహ ప్రతిష్ట



యర్రగుంట్ల మేజర్ న్యూస్ : పట్టణంలోని ఇందిరానగర్ లో సీతారామచంద్ర లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి నూతన విగ్రహ ప్రతిష్ట మరియు ధ్వజస్తంభ స్థాపన కలశ ప్రతిష్ట కార్యక్రమం సోమవారం పూజా కార్యక్రమం మొదలుపెట్టారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలోని ప్రజలందరూ పాల్గొని జయప్రదం, అనంతరం భక్తులకు ఆలయ కమిటీ అన్నప్రసాద కార్యక్రమం ఉంటుందని సీనియర్ పాత్రికేయులు సదాశివరెడ్డి కోరారు.

# అంగన్వాడి టీచర్లకు హెల్పర్లకు కనీస వేతనం రూ.26,000 కల్పించాలి

## చెప్పిన హామీలను మరచిన కూటమి ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవు : సిఐటియు,




పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్లో పనిచేస్తున్న అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ కు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలనీ ఐసిడిఎస్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యన్ భైరవ ప్రసాద్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ తమ సమస్యలు పరిష్కారం చేయాలని 42 రోజులుగా దీక్షలు చేస్తూ తమ జీతాలు పెంచమని అడిగితే జీతాలు పెంచలేదన్నారు. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న టిడిపి జనసేన మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే జీతాలు పెంచుతాం అని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ విషయాన్ని పట్టించుకోవడం లేదని, ఇలాంటి కూటమి ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా అంగన్వాడి సత్తా ఏంటో గత ప్రభుత్వానికి తెలిసిందని ఇప్పుడు ఈ ప్రభుత్వము కూడా అంగన్వాడీల సమస్యలపై దృష్టి సారించి వారికి కనీస వేతనాలు రూ. 26,000 కల్పించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు గ్రాట్యూటీ కల్పించాలని, రాష్ట్రంలో ఉన్న మొత్తం మినీ సెంటర్లను మెయిన్ సెంటర్ లగా జీవో మార్పు చేయాలని, హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడ్లైన్స్ రూపొందించి అమలు చేయాలని, సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు అమలు చేయాలని, సాధికారత సర్వేలో ప్రభుత్వ ఉద్యోగులు అనే పదాన్ని తొలగించాలని, సర్వీసులో ఉండి చనిపోయిన వారికి దహన సంస్కరణలు ఖర్చులు రూ.20,000 ఇవ్వాలని, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమ్మె కాలంలో చనిపోయిన వారి కుటుంబానికి ఇవి వర్తించేటట్టు అమలు చేయాలని, అన్ని యాప్ లను కలిసి ఒకే యాప్ గా మార్పు చేయాలని, పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు సీనియర్లు అయిన అంగన్వాడీ టీచర్ల కు వెంటనే ప్రమోషన్ కల్పించాలని, మెనూ ఛార్జీలు పెంచాలని, ఉచితంగా గ్యాస్ సరఫరా చేయాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవులు కనీసం మూడు నెలలు ఇవ్వాలని, ప్రీస్కూల్ పిల్లలకి తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలని,5 సంవత్సరాల లోపు పిల్లలందరూ అంగన్వాడి సెంటర్ లోనే వారికి చదువు చెప్పించాలని జీవోలు మార్పు చేయాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యురాలు అంగన్వాడీ టీచర్ ఓబులాపురం విజయమ్మ, సిఐటి మండల నాయకులు బొజ్జా చిన్నయ్య, ఐసిడిఎస్ ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి మేరీ, అధ్యక్షురాలు వినోదదేవి, సెక్టార్ లీడర్లు జ్యోతిమ్మ, రేణుక, విజయమ్మ, లక్ష్మీదేవి, లావణ్య, రమాదేవి అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# మొబైల్ ఆధార్ కేంద్రాలు ఏర్పాటు

## ఎంపీడీవో జ్యోతి



కమలాపురం, మేజర్న్యూస్ : మండల వ్యాప్తంగా 8 సచివాలయాలలో మొబైల్ ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీవో జ్యోతి తెలిపారు. ఈ నెల 18,19, న చిన్న చెప్పలి, జంబాపురం, సచివాలయా లు 20,21, న దేవరాజు పల్లి , ఎర్రగుడిపాడు, సచివాలయా లు,24, 25న కమలాపురం సచివాలయం,-1, కోగటం 27, 28న కమలాపురం సచివాలయం-2, పందిళ్ళ పల్లె, రైతు భరోసా కేంద్రాలలో మొబైల్ ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

# పీలేరు పట్టణంలో విచారణ పేరుతో సిండికేట్ వైద్య వ్యాపారాన్ని ప్రోత్సహిస్తున్న జిల్లా విచారణ అధికారుల బృందం

## మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు



**పీలేరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా విజిలెన్స్ పీలేరు పట్టణంలో శ్రీలక్ష్మి ప్రైవేట్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ గుండ్లూరి రామాంజి సొంత ఆసుపత్రికి చికిత్స నిమిత్తం రోగులు వెళ్ళగా ఆ పేషంట్‌కి ఉన్న జబ్బుకు మొదటిగా సరైన చికిత్స అందించకుండా ఆ పేషెంట్స్ కు ఉన్న జబ్బుకు లోబడిన రక్త పరీక్షలు రక్త పరీక్షలు గాని, స్కానింగ్ లు గానీ అవసరం లేకున్నా , అధికమందులు రాయడం రోగికి జబ్బు తీవ్రత ఎక్కువగా ఉందని రోగులను డాక్టర్ రామాంజి భయభ్రాంతులకు గురి చేస్తుండడంతో ఆరోగ్యంతో పాటు రోగులు ఆర్థికంగా కూడా నష్టపోతున్నారని,. అతను అందించిన చికిత్సకు అధిక మొత్తంలో వసూలు చేస్తూ పేషంట్లను నిలువు దోపిడీకి గురి చేస్తున్న ప్రైవేట్ ఆసుపత్రి వైద్యుడిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని గత నెల 27వ తేదీన డిఎంహెచ్ఓ కొండయ్య కు ఫిర్యాదు చేయడం జరిగింది. అనంతరం డిఎంహెచ్ఓ స్పందించి విచారణ అధికారుల బృందాన్ని నియమించడం జరిగింది. ఆ తర్వాత డిఎంహెచ్ఓ కొండయ్య దీర్ఘకాలిక సెలవు పై వెళ్లడంతో ఆ తర్వాత విచారణ అధికారుల బృందం విచారణకు రాకుండా కాలయాపన చేస్తున్న నేపథ్యంలో ఈనెల 14వ తేదీన ఇంచార్జ్ డిఎంహెచ్ఓ శైలజకి మరల ఫిర్యాదు చేయడంతో ఆమె తక్షణమే స్పందించి ఈ విచారణ వేగవంతం చేయవలసిందిగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అందులో భాగంగా నేడు అన్నమయ్య జిల్లా మాస్ మీడియా ఆఫీసర్ దేవ శిరోమణి ఫిర్యాదుదారునికి ఉదయం 9: 23 నిమిషాలకి సమాచారం ఇచ్చి ఈరోజు ఉదయం 11 గంటలకు శ్రీలక్ష్మి హాస్పిటల్ కు వస్తానని మీరు అందుబాటులో ఉండాలని తెలియజేశారు. తర్వాత విచారణ అధికారికి 11:09 నిమిషాలకు ఫోన్ చేసి ఎక్కడున్నారని అడగడంతో ఐదు నిమిషాలలో హాస్పిటల్ దగ్గరికి వస్తానని తెలియజేశారు . అనంతరం పలుమార్లు విచారణ అధికారికి చరవాణి ద్వారా సంప్రదించగా ఆ అధికారి స్పందించకపోవడంతో మధ్యాహ్నం 1:45 గంటల వరకు శ్రీ లక్ష్మీ హాస్పిటల్ ఆవరణ నందు ఉండి అనంతం వెన్ను తిరగడం జరిగింది. ఆ తర్వాత సుమారు మధ్యాహ్నం2:26 నిమిషాలకు విచారణ అధికారి దేవ శిరోమణి విచారణ నిమిత్తం శ్రీ లక్ష్మీ హాస్పటల్ నందు హాజరుకావాలని ఫిర్యాదుదారునికి చరవాణి ద్వారా సమాచారం ఇవ్వడంతో , మేము చాలాసేపు అక్కడే ఉన్నాం ఇప్పుడు నేను సంబంధిత బాధితులు అందుబాటులో లేమని చెప్పడంతో అందుకు ఆమె విచారణకు ఫిర్యాదుదారుడు మరియు సంబంధిత బాధితులు తనకు అవసరం లేదని, విచారణ ఒక ప్రైవేట్ వ్యక్తి ఆధ్వర్యంలో వీడియో రికార్డ్ చేపించి మీకు పంపిస్తామని ఒక జిల్లా స్థాయి అధికారి అనడం చాలా దారుణమైన విషయమని, ఇలాంటి సంఘటనలు శ్రీలక్ష్మి ఆసుపత్రి నందు కోకొల్లలుగా జరుగుతున్న నేడు విచారణ నిమిత్తం విచ్చేసిన అధికారుల బృందం ఆ వైద్యుడికి వతాస్తుగా మద్దతు తెలుపుతూ తమదైన చేతివాటంతో సిండికేట్ వ్యాపారానికి సహాయ సహకారాలు అందిస్తున్నారేమోనని అనుమానాలు ఉన్నాయి. త్వరలో విచారణ అధికారుల బృందంపై జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ కమిషనర్ వారికి ఫిర్యాదు చేయబడును.